
తెలంగాణ విముక్త ప్రాంతాల్లో



"నాభూమి నాకిప్పించండి. నాకు పొలం కావాలి" అంటూ వచ్చాడు ఆ రైతు.

"నీ వెవరూ? నీపొలం ఏది" అక్కడున్న రైతులు అడిగారు.

అప్పుడు ఆ రైతు గ్రామపంచాయితీతో చెప్పాడు. అతడు ఇండియన్ యూనియన్ ప్రాంతంనుంచి తిరిగివచ్చాడు. అక్కడికి రజాకార్ల ఘాతుకచర్యలు ప్రారంభదినాల్లో గ్రామాన్ని విడిచి పారిపోయాడు. తిరిగి ఆంధ్ర మహాసభ, ప్రజాసైన్యం ఆధ్వర్యం క్రింద ఏర్పడుతున్న నూతన విధానాన్నిగూర్చి విని తిరిగొచ్చాడు. నూతన విధానం — అందులో దేశముఖులకు దోపిడిదారులకు స్థలంలేదు — అదే అతన్ని ఆకర్షించింది.

కాని అతనికి తెలియదు - అతని పొలం ఎక్కడుందో ? ఎంత ఉందో ? అతనితాతకు పొలం ఉండేదట. దాన్ని దేశముఖు అక్రమంగా స్వాధీన చేసుకున్నాడట. ఇదికూడ అతని తల్లి చెప్పటంవల్లనే అతనికి తెలుసు. అయినా అక్రమంగాపోయిన అతని పొలం అతనిదే - అతనికి కావాలి. పంచాయితీని కోరాడు - అతని పొలం తిరిగి ఇప్పించమని.

గ్రామ పంచాయితీదార్లు గ్రామంలో ముదుసలులను కలుసుకొనేందుకు బయలు దేరారు. ఏనాటిమాటోనా యిది. ముసలివారి కైనా అతని తాత పొలంగూర్చి ఏమైనా తెలుసునేమోనని. ఆ పెద్దలు చెప్పినప్రకారం గ్రామలెక్కలను తనిఖీ చేశారు. నిజమే అతని తాతకు పొలంఉండేది. తర్వాత అది దేశముఖుది అయిపోయింది. అమాంతం ఒక రోజు ఉదయం.

ఆ రైతుకు అతని పొలం తిరిగి స్వాధీన మయింది. అతని తాత కాలంలో దేశముఖుచే అన్యాయంగా లాక్కొనబడినది తిరిగి అతనికి వచ్చింది.

ఇది ఒక ఉదహరణ మాత్రమే. ఈమాదిరి సంఘటనలు వేనకువేలున్నాయి. ఈ మాదిరిగా నూతన వ్యవస్థ విముక్త తెలంగాణా ప్రాంతం లోని 2500 గ్రామాల్లోను ఉంది. అమలు జరుపబడుతోంది. ప్రజాపోరాటపు ప్రారంభపు దినాల్లో గ్రామాల్ని విడిచిపోయిన ప్రజలు తిరిగి వస్తున్నారు. ఈ ప్రవాహం రోజురోజుకీ ఎక్కువవుతోంది.

ఒక్క గ్రామాన్ని ఒదిలిపోయినవారే కాక బెజవాడ మొదలగు దగ్గిర ప్రాంతాల నుండి అనేకమంది కష్టజీవులు వస్తున్నారు. తెలంగాణావిముక్త ప్రాంతంలో నూతన విధానంలో వచ్చేస్తున్నారు.

నేను వచ్చినవారిలో ఒకర్ని "తెలంగాణాలో ఉండటమంటే ప్రతినిత్యం పోరాటమే కదా ? యూనియన్ నుంచి ఎందుకు వచ్చేసార"ని అడిగాను. అతనిసమాధానం తెలుసా ?

"ఇండియన్ యూనియన్‌లో ఉంటే మాత్రం రక్షణ ఏమిటి ? బ్రిటిష్ పరిపాలనలో ఉన్నట్లే నేడూ అక్కడ భూస్వామిక విధానం అమలులోవుంది. పోలీసు జులుంకి అంతులేదు. అడిగేవాడు ఎవడూలేదు. తెల్ల దొరలబదులు నల్లదొరలు పాలిస్తున్నారు.... బ్రతకటమే కష్టమైపోయింది. రక్షణవిషయం అడగనే అక్కర్లేదు.... కంచే చేను మేస్తే...."

మరో విషయం ముస్లింలు కూడా తిరిగి వస్తున్నారు. వారిలో ఎక్కువమంది రైతులు,

వినూత్న జీవిత శకారంభం

జీవించాలని ఉవ్విళ్లూరుతున్నారు. చాలా మంది కార్మికులు 30, 40 సం॥లకు పూర్వమే తెలంగాణా వొదిలినవారు తిరిగి గ్రామాలకి వ్యవసాయ కూలీలు. నూతన విధానం గురించి విని - తమ తోడిసోదరుల పాలనలో హిందూ

(— మిగతా 22 వ పేజీలో —)

...ద్ర యువజన ఫెడరేషన్ పక్ష పత్రిక
...పుటి 2 — సంచిక 12 * ఆగస్టు 20, 1948

సంపాదకీయం:

కాశ్మీర్ విభజనా?

మిత్రరాజ్యసమితి కాశ్మీరు కమిషన్ దేశములో కాలిడింది. పాకిస్థాన్, ఇండియన్ యూనియన్ ప్రభుత్వ నాయకులతో సంప్రదింపులద్వారా కాశ్మీర్ సమస్య 'విచారణ' ప్రారంభమయింది కమిషన్ ఏ ఏ విషయాలపై విచారణ జరుపనున్నంతవరకు ముందు తెలియజేయాలని, అప్పుడే భారతదేశ ప్రభుత్వం కమిషన్‌లో సహకరించగల్గింది లేనిది స్పష్టం జేయగలదని పదే పదే హెచ్చరికలు ప్రకటించిన విదేశాంగమంత్రి నెహ్రూ, తన ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం రాకపోయినా "అంతర్జాతీయ సంస్థలకిచ్చే మర్యాదలన్నింటినీ కమిషన్ కేర్పరచి" తన వెనుకటి ప్రకటనలకు ఏ మాత్రం విలువలేదని, కాశ్మీరు కమిషన్ వెనుకనున్న ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులను మన ప్రధాని ఎదిరించలేడని రుజువుపర్చాడు.

భారత ప్రభుత్వంయొక్క - ముఖ్యంగా విదేశాంగమంత్రి నెహ్రూయొక్క యీ దిగజారుడు రాజకీయాలు సామ్రాజ్యవాదులకు మరింత ధైర్యాన్నిచ్చాయి. కమిషన్ విచారణ తతంగం ఇండియాలో ప్రారంభించినదో లేదో - అప్పుడే ఇంగ్లండులోని సామ్రాజ్యవాద పత్రికలు 'కాశ్మీరుసమస్యా పరిష్కార మార్గాలు' జూప ప్రారంభించాయి. టోరీ ఇంపీరియలిస్టుల పత్రిక 'ఎకనమిస్టు' కాశ్మీరును విభజించి, పాకిస్థాన్, ఇండియాలకు రాజీ జేయమని సంపాదకీయాలు ప్రకటించింది మన దేశ వ్యవహారాలలో సామ్రాజ్యవాదులు జోక్యం కలుగజేసుకొనుటకు వీలిచ్చిందెవరు? ఈ కమిషన్ కాశ్మీరు విభజనను కోరినచో, భారత ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని అంగీకరించదనే గ్యారంటీ ఏమిటి?


ఆంగ్లో - అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రపంచ పెత్తనానికి అంతర్జాతీయ అధికార ముద్రలువేస్తున్న మిత్రరాజ్యసమితికి, కాశ్మీరు సమస్యను 'న్యాయం జేయుమని' తీసుకొని వెళ్లిన భారతప్రభుత్వ చర్యయే మనదేశ వ్యవహారాలలో, ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు కలుగజేసుకొనుటకు వీలునిచ్చింది. వెనుక దక్షిణాఫ్రికాలో భారతీయులపై నిర్బంధాలనుగూర్చి మిత్రరాజ్యసమితికిఅప్పీలు జేయగా కలిగిన ఫలితమేమిటి? ఇండోనేషియాలో రిపబ్లిక్ - డచ్చిప్రభుత్వాలను రాజీ పేరతో అమెరికన్ సామ్రాజ్యవాదులు మిత్రరాజ్యసమితి కమిషన్‌ను తమపెత్తనాన్ని ఇండోనేషియాపై ఏర్పరచుకొనుటకు ఉపయోగించుకొనలేదా? ఈ ఘటనలు మిత్రరాజ్యసమితిని ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ కీలుబొమ్మల మెజారిటీతో తమ స్వప్రయోజనాలకుపయోగించుకొంటున్నారని మన పరిపాలకులకు స్పష్టంగావలసింది. కాని నెహ్రూకు సామ్రాజ్యవాదులు తనకు న్యాయం గలుగజేస్తారని నమ్మకం ఉందిగాని తన ప్రజలపై ఆధారపడి కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవాలనే దృష్టి లేదు. అందుచేత భారతప్రభుత్వం యీ సమస్యను మిత్రరాజ్యసమితి కెక్కించింది

కాశ్మీరు సామ్రాజ్యవాదుల ప్లానులో కీలకస్థానమాక్రమిస్తుంది. రష్యా వ్యతిరేకయుద్ధానికి దక్కని మిలటరీ కేంద్రం కాగలదు. కాశ్మీరుపై పెత్తనమున్న పాకిస్థాన్, ఇండియాలకు నిత్య కీచులాటలుబెట్టి యిరుదేశాలకు 'మధ్యవర్తులుగా' నటిస్తూ ఇరుదేశాలను తమ గుప్పెటులో అట్టిపెట్టుకొనవచ్చు. అందుచేతనే భారత ప్రభుత్వానికి యీ సమస్య మిత్రరాజ్యసమితికి వెళ్ళినగాని పరిష్కరింపబడదని తమ వైస్రాయి మౌంటుబాటన్‌చే బోధ చేయించారు. మిత్రరాజ్యసమితికి ఇండియా యీ సమస్యపై ఫిర్యాదుచేసిన - కమిషన్ పేర్లతో తమ పెత్తనాన్ని కొనసాగించవచ్చునని వీరి ప్లాను భారత ప్రభుత్వ నాయకులకే మాత్రం రాజకీయ చాతుర్యమున్నా - సామ్రాజ్యవాదుల కుట్రలను కనుకొనగలరు కాని, యధార్ధాలనుండి నేర్చుకొన తిరస్కరించే 'అంతర్జాతీయవాది'యైన మన విదేశాంగ మంత్రి సామ్రాజ్యవాదులు కోరినదే చేశాడు

మిత్రరాజ్యమండలి చర్చలలో గూడ సోవియట్ ప్రతినిధి కమిషన్ల తతంగంలోని కుట్రలు బయటబెట్టి ఇండియాకు రాగల ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించాడు! కాని ఇండియా ప్రతినిధి కమిషన్ నిర్మాణానికి అంగీకరించాడు.

మిత్రరాజ్యసమితి సమావేశానంతరమైనా మన ప్రభుత్వం తమ తప్పిదాలను దిద్దుకొన ప్రయత్నించలేదు ప్రజలను విశ్వాసంలోనికి తీసుకొని కాశ్మీరుకమిషన్‌ను భారతభూమిపై అడుగిడవద్దని చెప్పుటకు ధైర్యంలేదు. ఇలా చేసిన డాలరు రాజులకు, ఇంగ్లీషు ప్రభువులకూ కోపంరాదూ? మరి డాలరు అప్పులు ఎలా వస్తవి? అందుచేత భారత ప్రభుత్వం సామ్రాజ్యవాదులు మన దేశ వ్యవహారాలలో ప్రవేశించ అంగీకరించింది

ఇంతవరదాకా సామ్రాజ్యవాదుల న్యాయంపై భ్రమలు అట్టిపెట్టుకొని భారతప్రజల స్వాతంత్ర్యహక్కుల ధారావత్తంజేసిన మన ప్రభువరేణ్యులు - రేపు సామ్రాజ్యవాదులు కోరిన కాశ్మీర్ విభజనను అంగీకరించరని నమ్మకమేమిటి? సామ్రాజ్యవాదులు కాశ్మీర్ విభజనను కోరుతున్నారు. రష్యా సరిహద్దులలో మిలటరీ స్థావరాలు నిర్మించుటకు ప్లానులు వేస్తున్నారు సామ్రాజ్యవాదులముందు ప్రణమిల్లే మన నాయకులధోరణి -వారిని మరింత సంతోషపరుస్తుంది కనుక ప్రభుత్వంయొక్క యీ స్థితిని తొలగించుటకు ప్రజాసమీకరణ ప్రారంభమవ్వనిది కాశ్మీర్ విభజింపబడే అపాయంవుంది ఈపరిస్థితిని తొలగించగలవారు ప్రజలు మాత్రమే భారతదేశంలోని - పాకిస్థాన్ - కాశ్మీరులలోని అభివృద్ధికర శక్తులే ప్రమాదాన్ని గుర్తించవలసియుంది కాశ్మీరులో రాజరికానికి స్వస్తిజెప్పి-దున్నేవాడికే భూమి అనే సూత్రాన్ని అనుసరించి ప్రజాస్వామిక ఆర్థిక వ్యవస్థను నిర్మించవలసియుంది. అప్పుడే కాశ్మీర్ ప్రజల ఐక్యతకు గ్యారంటీ అప్పుడే కాశ్మీరు ప్రజలు తమ భవిష్యత్తును గూర్చి వారు నిర్ణయించుకొనగలుగుతారు. సామ్రాజ్యవాదుల కుట్రల నరికట్టగలుగుతారు ఈపవిత్ర కర్తవ్య నిర్వహణకు భారతదేశం - పాకిస్థాన్- కాశ్మీరులలో అభివృద్ధిశక్తులు ఐక్యమై తమ ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులముందు మోకరించే వైఖరికి స్వస్తిజెప్పవలసియుంది అప్పుడే సామ్రాజ్యవాదుల ప్లానులు ఎదిరించగలం.



మలయాలో హిట్లరు

మలయాలో బ్రిటిష్ చేస్తున్న 'కమ్యూనిస్టు వ్యతిరేక' చర్యలకు ఇదీ-అదీ అని గాలికారణాలు చెప్పే దశకూడా దాటిపోయింది. తూర్పు-ఆగ్నేయ-ఆసియా బ్రిటిష్ కమిషనరు జనరల్ మాల్ కామ్ మాక్ డొనాల్డు 'బలాత్కారంగా ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకునేందుకు కమ్యూనిస్టుల కుట్ర' అని సరిగా హిట్లరు త్రోవలోనే, రేడియో ఉపన్యాసంఇచ్చాడు.

హిట్లరు త్రోవను నడవటమే గాక, హిట్లరు ఉపయోగించిన మాటలనే ఉపయోగించాడు. 'పుర్రెలు తీస్తాం - బుర్రలు కొడ్తాం' ఈ హిట్లరు మాటలనే మాక్ డొనాల్డు ఉపయోగించాడు. టెర్రరిస్టుయొక్క జీవితం మాచేతులలో (అంటే దయగల బ్రిటిష్ సైనికాధికారుల చేతులలో) పడ్డలగాయితు కొద్ది రోజులు మాత్రమే". ఇది ఆయన మలయా ప్రజలకిచ్చిన దివ్యసందేశం. "టెర్రరిస్టు అంటే పోలీసు రాజ్యాన్ని వ్యతిరేకించే ఏ వ్యక్తిఅయినాసరే" నుంచి నిర్వచనం కదూ ?

> ## విలేఖరులకు
>
> ★
>
> మీరు పంపే వార్తలు క్లుప్తంగా పేజీకి ఒకవైపున మాత్రమే సిరాతో వ్రాసిపంపాలి. రిపోర్టులపై తేదీ, మీసంతకం తగిన ఆధారాలతోకూడిన వివరాలు వుండాలి. లేకపోతే ప్రకటించ బడవు.

ఈలోగానే 'ఇఫో'కి 40 మైళ్ళ దూరంలో, ఒక మలయన్ కాంపుపై విమానబలాల సాయంతో అగ్నివర్షం గురిపించి, పదాతి దళాలను పంపించారు. ఈదళాలు అక్కడికి చేరేసరికి పాపం పడిపోయిన గుడిశలుతప్ప ఇంకేం కనిపించలా. మలయన్ వీరులు ఆకాంపును విడిచి ఎప్పుడో వెళ్ళారు

బ్లిట్జ్, జులై 31

గాలికబుర్లకు బర్తర్ఫ

వాషింగ్ టన్: 'బులిటిన్ ఆఫ్ ఏటామిక్ సైంటిస్ట్సు' జులై సంచికలో 'ఓక్ రిడ్జి ఏటమిక్ ప్లాంట్'లో పనిచేస్తున్న ఎనిమిదిమంది ప్రముఖ శాస్త్రజ్ఞులస్థితి గూర్చి ప్రకటించబడింది. ఆ శాస్త్రజ్ఞులపై నీలాపనిందలు మోపి, అనుమానంపై వారిని ఉద్యోగాల నుంచి తొలగించగలమని భయపెట్టూ ప్రజాస్వామిక అమెరికా ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసింది

వారిలో ఇద్దరిని అప్పుడే తొలగించారు. మిగతా ఆరుగురి విషయం చర్చనీయాంశంగా వుంది. తొలగించబడ్డవారిపై మోపిన చార్జీల విషయంగూర్చి ఇతర శాస్త్రజ్ఞులు అటువంటి మతిలేని నిందలు ఇంతవరకు ఎవరూ చేసి వుండరు. ఉట్టి రూమరు ఆధారం తప్ప అధికారులకు విశ్వసించదగిన ఆధారం లేదు. ఈ చర్యలవల్ల అధికారానికి కళ్ళు చెవులు లేవని బుజువవుతోంది" అని చెప్తున్నారు.

ఉదాహరణకు: ఒకామె చెప్పిందట — ఆ శాస్త్రజ్ఞుని దూరపు చుట్టాలలో ఒకరు కమ్యూనిస్టని. ఒక పెద్ద భూస్వామి రిపోర్టు చేశాడట - కమ్యూనిస్టులచే నడుపబడుచున్న 'న్యూ మేశస్' పత్రిక యొక్క ఒక కాపీ ఒక శాస్త్రజ్ఞుని కాగితాల బల్లమీద తాను (భూస్వామి) చూశాడట. ఇంకోటి - ఒక శాస్త్రజ్ఞుని భార్య యొక్క దూర బంధువు ఫాసిస్టు వ్యతిరేకసమితిలో సభ్యుడని. ఇంతకన్నా తమాషా అయినది — ఆ శాస్త్రజ్ఞుని భార్య వైపు బంధువు సహకారోద్యమం వారు నడుపుతున్న ఒక కాంపుకు వెళ్ళాడట.

తెలిసిందా అమెరికన్ ప్రజాతంత్రం ?

బ్లిట్జ్, జులై 31

డాలరు జేబులో ఇండియా

లండన్ : మిత్రరాజ్యసమితి తయారుచేసిన పాలెస్టయిన్ ప్లానును భగ్నం చేసిన అమెరికన్ నూనె వ్యాపారస్తులకూటమికి దాసానుదాసుడు హెండర్ సన్. ఇతడే ఇదివరకు ఈస్టరన్ డివిజన్ కు అమెరికా రాయబారి ఇప్పుడు ఇండియా రాయబారిగా వచ్చాడు.

ఇండియాలో రైతుకూలీ ప్రజా వ్యతిరేక చర్యలతో, క్రూర నిర్బంధవిధానాన్ని కాంగ్రెసు ప్రభుత్వం అమలు పరుస్తున్నపుడు మలయాలో బ్రిటిష్‌వారు ప్రజోద్యమాన్ని రక్తపుటేరులలో ముంచుతున్న ఈసమయంలో రాయబారిగా హెండర్ సన్ నియామకం, ఇండియాను అమెరికన్ డాలరు జేబులో వేసుకునేందుకు, సోవియటు వ్యతిరేకకూటమిలో చేర్చేందుకు పన్నిన వ్యూహంలో ఒక భాగంగా కనిపిస్తోంది.

తూర్పు ఏషియాలో ప్రజోద్యమాలను అణచేందుకు ఆంగ్లో అమెరికన్ చర్యలను సమ్మేళనచేసి కుట్రలు పన్నుటలో సిద్ధహస్తుడైన హెండర్ సన్ని ఇండియానెత్తిన డాలరు హస్తం ఉంచేందుకు పంపటంలో సామ్రాజ్యవాదులు తెలివిగా ప్రవర్తించారని అనాలి.

ఇదివరకే, ఇండియాలో రాయబారిగా ఉన్న గ్రేడీద్వారా "సుస్థిరశాంతి" లేనిదే 'మార్షల్ నిధి' సహాయం (గ్రేడీ మాటలలో నెహ్రూ నిధి సహాయం) ఇండియాకు లభించదని అమెరికన్ ప్రభుత్వం స్పష్టపరిచింది. 'సుస్థిరశాంతి' అంటే, కమ్యూనిస్టుపార్టీని నిషేధించటం రైతుకూలీ ఉద్యమాలను నాశనము చేయటం పరిశ్రమలను జాతీయ చెయ్యం అని మాట (గ్యారంటీ) ఇవ్వడం - ఇంతే

(తరువాయి 19వ పేజీలో)

బెంగుళూరు

మాటల్లో విద్యార్థి ఐక్యత చేతల్లో

విద్యార్థి కాంగ్రెసు మహాసభ

అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు (వర్మ గ్రూపు) ప్రథమ మహాసభ బెంగుళూరులో జూలై 6 నుంచి 9 వరకు జరుపబడింది. 'విద్యార్థి ఉద్యమ పునర్నిర్మాణానికి ప్రతి కాలేజీలోను హైస్కూలులోను విద్యార్థులందరి ప్రాతినిధ్యం వహించు జాతీయ విద్యార్థి సంస్థను నిర్మించుటకు" నూతన పథకము తయారు చేయబడింది. "అన్ని తరగతుల విద్యార్థుల సహకారముపై యీ పథకము విజయం ఆధారపడి వున్నదని" తీర్మానములో ప్రకటించుతూ, తీర్మానం ఆమోదించిన కొన్ని గంటలలో నాయకులమధ్య కీచులాట ప్రారంభమై, రెండు ముఠాలుగా చీలిపోయారు 18 మాసాలక్రితం ఢిల్లీలో బోనుముఠా చీలిపోయింది తిరిగి బెంగుళూరులో సోషలిస్టుముఠా చీలిపోయింది.

రెండువేలమంది ప్రతినిధులను ఆశించినప్పటికి, పత్రికలు వుదారంగా 300 మంది ప్రతినిధులని ప్రకటించినప్పటికి, 100 మంది మాత్రమే వచ్చారు. "మొత్తం 100 మంది కౌన్సిలర్లు (ప్రతినిధులు కాబోలు బి!) హాజరయ్యారు." అని యువజన కాంగ్రెసు పత్రిక క్రాంతి ప్రకటించింది కొద్దిమంది ధనవంతులు వుదార విరాళాలద్వారా మహాసభ జరుపబడింది. ఆహ్వానసంఘ సభ్యత్వం రుసుము రు 50 లు నిర్ణయించి సామాన్య విద్యార్థులకు ప్రమేయము లేకుండా చేయబడింది

విద్యార్థి సమస్యలులేని విద్యార్థి సభ

మహాసభ కార్యక్రమములో విద్యార్థి హక్కులు గురించిగాని, విద్యార్థి సమస్యలను గురించిగాని, పౌరసత్వ హక్కులపైన, రాజకీయ స్వాతంత్ర్యంపైన, జరుపబడుచున్న ప్రభుత్వదాడిని గురించి గాని, ఒక్కమాట ఎత్తుకోలేదు విద్యార్థుల నెదుర్కొంటున్న సీట్లు కొరత, జీతాల పెంపుదల, కిరసన్ కాగితం కొరత, నిరుద్యోగం విద్యార్థుల కడగండ్లు, వీరి దృష్టిలో లేనేలేవు. పరిశ్రమలను జాతీయం చేయుటకుని రాకరించి, నష్టపరిహారంలేకుండా జమీందారీ విధానరద్దు నిరాకరించి కంట్రోళ్ళను తొలగించి దేశంలోని దోపిడిదారులు కోట్లలాభాలను గడించుటకు సహాయంచేస్తున్న ప్రభుత్వ అభివృద్ధినిరోధక పంథాను ఓడించాలని పిలుపు యివ్వబడలేదు విద్యార్థి వుద్యమంపై ప్రధానంగా విద్యార్థి ఫెడరేషన్‌పై జరుగుచున్న ఫాసిస్టు నిర్బంధాలను యీ మహాసభ ఖండించలేదు. "మజుదూర్ కిసాన్ రాజ్యం" అని పొలికేకలువేస్తున్న విద్యార్థి కాంగ్రెసు నాయకులు మలబారు, ఆంధ్ర, బెంగాలులో రైతుసంఘాలపైన, ట్రేడుయూనియన్‌లపైన ప్రజాసామాన్యముపైన పోలీసులచే జరపబడుచున్న ఫాసిస్టు హింసాకాండలకు నిరసనైన తెలపలేదు. క్రాంతి (20 7-48)లో "ఏవిధమైన రాజకీయతీర్మానం ప్రవేశపెట్టుటకు విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గం నిరాకరించింది."

విద్యార్థి కాంగ్రెసు విద్రోహచర్యలు

విద్యార్థి కాంగ్రెసు పుట్టుకనుంచి అవలంబించుతూ వచ్చిన విద్యార్థి వ్యతిరేక పంథాకు అనుసరణ మాత్రమే యీ పోకడ విద్యార్థుల హక్కులకొరకు జరుపు ప్రతి పోరాటంలోను విద్యార్థి కాంగ్రెసు నాయకులు విచ్ఛిన్నకర పాత్ర వహించుతూవున్నారు. ఆంధ్రదేశంలో విద్యార్థి కాంగ్రెసు నాయకులు 1946 ఆగస్టు 9 సమ్మెలను బందరు పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కృషి చేశారు 1947 సం॥ గుంటూరు పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు సైప్పు పంచనజేరి విద్యార్థి లోకంచే అసహ్యించుకోబడ్డారు బొంబాయి విద్యార్థి మహాసభపై జరిపిన కాల్పులను సిగ్గులేకుండా సమర్థించారు వీరి విచ్ఛిన్నకరపాలసీ అంతిమ ఘట్టం జూన్ 12 న చీరాలలో రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గం (సుంకరముఠా) కమ్యూనిస్టులకు, విద్యార్థి ఫెడరేషన్ వర్కరులను ప్రభుత్వానికిపట్టి ఇవ్వాలని తీర్మానం చేసే నీచస్థితికి దిగజారారు (జన్మభూమి 14-6-48) ఇదేవిధంగా అనేక ప్రాంతాలలో విద్యార్థి కాంగ్రెస్ నాయకత్వంపనిచేస్తూవచ్చింది

కొత్త ముసుగు

విద్యార్థి కాంగ్రెసు నాయకత్వం విద్యార్థి వ్యతిరేక విద్రోహ పాలసీవలన విద్యార్థి సామాన్యంనుంచి, విద్యార్థి కాంగ్రెసుసభ్యుల నుండి దూరమైంది ఈ విద్రోహపాలసీని కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థుల ప్రాపకాన్ని సంపాదించేందుకు విద్యార్థి వుద్యమ పునర్నిర్మాణమనె కొత్త ముసుగుతో ముందుకు వచ్చారు

వీరి పునర్నిర్మాణములో ముఖ్యమయిన భాగములు రెండు. (1) నూతన జాతీయ విద్యార్థి సంస్థ "సామాన్య క్షేమాలకు, వినయాలకు కట్టుబడివుండటం", (2) "రాష్ట్ర, కేంద్ర విద్యా మంత్రుల, యూనివర్సిటీ అధికారుల సహాయంతో యీ సంస్థ నిర్మించటం. ఈ సంస్థలో వివిధ రాజకీయాభిప్రాయాలుగల విద్యార్థులుండవచ్చు"

"రాజకీయాలు వద్దు... వద్దు..."

మొదటి నినాదం అర్థం "రాజకీయాలకు తిలోదకాలు" యివ్వటమే దీన్ని అనుసరించే శ్రీ కృపాలనీ, లోహియా "రాజకీయాలకు విద్యార్థులు దూరంగా వుండి ఐక్యతతో మెలగాలని హితోపదేశం చేశారు. జాతీయ మితవాద నాయకత్వంయొక్క యీ నినాదం యీనాటిది కాదు. స్వాతంత్ర్యోద్యమంలో విద్యార్థులు మితవాదులయొక్క రాజీ రాజకీయాలను విడనాడి విప్లవాత్మకమైన విద్యార్థి వుద్యమం నిర్మించి నాటినుండి వీరు కృషి చేస్తూ వున్నారు. 1940 గాంధీజీ "విద్యార్థులు రాజకీయాలకు దూరంగా వుండాలని" నినాదం యిచ్చినా విద్యార్థిలోకం యీనినాదాన్ని త్రోసిరాజన్నది. యీ నినాదం యొక్క అంతరార్థమేమిటి ? దేశంలో విజృంభించుతున్న విప్లవశక్తులనుంచి విద్యార్థి శక్తిని దూరం చేయాలని స్వార్థపరులు చేసే

విద్యార్థి మహాసభ

"జాతీయవాదుల, జాతీయ వ్యతిరేకుల మధ్య కలయిక అసంభవము, అభివృద్ధి నిరోధకమని ఆంధ్ర ప్రతినిధులు తీవ్రంగా ప్రతిఘటించారు.

కుట్ర. దేశంలో రాజకీయ ప్రాథమిక పత్రికా స్వాతంత్ర్యాలు మట్టిపాలు చేయబడి పెట్టుబడిదారులు దేశ ఆర్థిక వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకొన్న యీ రోజుల్లో, ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేకపాలసీతో ఫాసిస్టు (క్రాంతి 20-7-48) బెంగుళూరు తీర్మానం విద్యార్థిలోకాన్ని రాజకీయాలనుండి దూరం చేసి దేశంలోనున్న అభివృద్ధి నిరోధకులను వారికి తోడ్పడుతూవున్న ప్రభుత్వాన్ని బలపర్చేందుకు తయారయితే, విప్లవశక్తులను

విద్యార్థి ఉద్యమ విచ్ఛిన్నం

నిర్బంధాలను అమలు పర్చుతున్న యీరోజులలో యీ నినాదం అభివృద్ధినిరోధకులను బలపర్చుతుంది. ప్రజాద్రోహానికే తోడ్పడుతోంది. యిదే విధంగా చైనాలో జంగ్-కై-షేక్ కృషిచేసి పరాభవం పొందాడు. తప్పుడు నినాదాన్ని రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ (రంగాముఠా) విద్యార్థి ఫెడరేషన్‌కు అంటకడుతూ వారి మానిఫెస్టోలో ఇలా వ్రాశారు. "రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఐక్య విద్యార్థి వుద్యమాన్ని నిర్మించాలని ప్రచారం చేస్తూ తాము కోల్పోయిన నైతిక ప్రతిష్టను పెంచుకొన ప్రయత్నించుతోంది" బెంగుళూరు తీర్మానం ప్రకారం పై వాక్యాలు విద్యార్థి కాంగ్రెసుకు అన్వయించుతున్నవని రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు నాయకులు మతిభ్రమణలో మరచిపోయారా? లేక విద్యార్థులను వంచించేందుకు చేసే దొంగ ప్రచారమా?

విద్యార్థి వ్యతిరేకులతో కౌగిలింత

తీర్మానంలో రెండవ భాగం విద్యార్థి కాంగ్రెసు నైతిక ప్రతిష్టను కోల్పోయిందని స్పష్టంగా తెలియచేస్తూవుంది. దీని ఫలితమే నిరంకుశ విద్యాలయాధికారులు నిర్బంధాలు ప్రయోగించుతూవున్న మంత్రివర్గాల సహాయం యీ నూతన సంస్థకు అవసరమైంది. యీ నూతన సంస్థ నిర్మాణానికి విద్యార్థి వుద్యమ ద్రోహులు అండ కావలసివచ్చింది.

ఆంధ్ర ప్రతినిధుల పాత్ర

యీ నూతన సంస్థ నిర్మాణ నినాదంను అణచేందుకు ప్రత్యక్షంగా "జాతీయ కాంగ్రెసు రాజకీయ నాయకత్వాన జాతీయ ప్రభుత్వానికి అండగా ......పాటుపడవలసిందిగా (రా॥ వి॥ కాం॥ మానిఫెస్టో) ఆంధ్ర ప్రతినిధులు కోరారు. వర్మ వీరిని ప్రతిఘటించాడు. వీరి ప్రతిఘటన ఓడిపోతే తర్వాత కార్యక్రమములో పాల్గొనకూడదని నిర్ణయించుకొని ఎన్నికల సమయంలో తను "ప్రతికూలుడయిన వర్మను కౌగలించుకొని" రెండు స్థానాలు పొందారు. "ఆంధ్ర ప్రతినిధులు ఓడిపోయారు...కొంతమంది ఆంధ్ర ప్రతినిధులు నిష్క్రమించారు......పదవుల యుద్ధానికి పోటీపడింది రాజకీయపార్టీలువారే కాదు, ఎవరికి వారే చూసుకున్నారు. కొందరు ఆంధ్ర ప్రతినిధులు...వర్మను కౌగలించుకొన్నారు". (క్రాంతి 20—7—48) విద్యార్థి సేవ పేరిట వీరు అవలంబించుతూవున్న ముఠా రాజకీయాలకు మచ్చుతునక మాత్రమే.

వీరి ముఠా రాజకీయాలను మితవాద అభివృద్ధినిరోధక రాజకీయాలను దినదినాభివృద్ధి పొందుతూవున్న విప్లవ విద్యార్థి వుద్యమం ఓడించగల్గుతుంది.

పాఠకులకు విజ్ఞప్తి

★

'నవయుగ' పేజీల సంఖ్య పెంచమని పాఠకులనుండి అనేక జాబులు వస్తున్నాయి. కాని 'నవయుగ' ఆర్థిక స్థితిగతులు ధర పెంచకుండా పేజీలు హెచ్చించుటకు సావకాశమిచ్చేస్థితిలోలేవు. కనుక యికనుంచి వెల 4 అణాలు చేసి పేజీల సంఖ్య హెచ్చించ నిర్ణయించాం. ఇకనుంచి 'నవయుగ' 20 పేజీలు — 24 పేజీలలో ముద్రిస్తుంటాం. అంటే యింకా హెచ్చు తెలంగాణా వార్తలు, ఉద్యమ వార్తలు మీకందిస్తాం. మీరుగూడ సాయపడి ఏజన్సీలన్నీ బాకీలు తీర్చునట్లు,ప్రతుల సంఖ్య నేటికంటే హెచ్చగునట్లు చూచిన అన్ని సంచికలు 4అణాలకు 24 పేజీలు ముద్రించ గల్గుతాం.

చందాదారులకు మొత్తం యీ రేటును బట్టి సరిపెట్టబడును.

— మేనేజరు

'నవయుగ'

14–7–48 న కె. ఆర్. వల్లభన్, యం బి శర్మగార్లు అనకాపల్లి అల్యూమినియం కార్మికుల తగాదా విషయమై లేబరు ఆఫీసరు గారితో మాట్లాడి వచ్చుచుండగా, "మిమ్ములను సర్కిల్ యినస్పెక్టరుగారు రమ్మంటున్నారని" చెప్పి వారియువురను పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లి అరెస్టు చేసి డిటెన్యూలుగ తీసుకుపోయారని తెలుస్తోంది

*   *   *

16-7-48 న పోలీసులు స్థానిక భూస్వాముల మద్దతుతో కోవూరు తాలూకా రైతు సంఘ కార్యదర్శియైన ఏలూరు దశరథ రామయ్యగారిని అరెస్టుచేసి చెట్టుకు కట్టివేసి దుర్భాషలాడారని తెలుస్తోంది తరువాత వారిని రాజమండ్రి జైలుకు పంపారట.

*   *   *

17-7-48 తేదీన బందరుతాలూకా పెందుర్తి, రామనపూడి గ్రామాలపై రిజర్వుపోలీసులు దాడిచేసి మొత్తం 50 మందిని అరెస్టు చేశారు వీరిలో ఇద్దరు స్త్రీలుకూడవున్నారు. బంటుమిల్లి స్టేషనులో కొంతమందిని వదలివేశారు. 19 మందిని బందరు సబ్ జైలులో పెట్టారు వీరిలో 9 మాసముల గర్భిణి నార్ల సంపూర్ణాదేవికూడ వుంది. ఆమెకు బెడ్డింగు, బట్టలు యివ్వడానికికూడ మేజిస్ట్రీటు అంగీకరించలేదని తెలుస్తోంది ఈదాడులలో ప్రత్తి రామశేషయ్య, వెంకట్రామయ్యగార్లు పోలీసులకు సహాయపడ్డారని ప్రజలనుకుంటున్నారు పెందుర్రు, చినపాండ్రాక గ్రామాల్లో తిండికి వుంచుకున్న ధాన్యాన్నికూడ తీసుకుపోయారని తెలుస్తోంది.

*   *   *

25-7–48 న ఒంగోలుతాలూకా కారుమంచిగ్రామంపైనపోలీసులు దాడిచేసి స్థానిక కమ్యూనిస్టులైన వి ఆర్ శాస్త్రి, సి వి. కృష్ణారెడ్డిగార్ల యిండ్లు సోదాచేశారు నిషేధ వస్తువులు దొరకలేదు. జూన్ 23 వ తేదీ తరువాత యిది నాల్గవదాడి అని తెలుస్తోంది

*   *   *

27-7-48 న కోవూరు తాలూకా రైతు సంఘాధ్యక్షులైన, వృద్ధులైన భీమవరపు శేషయ్యగార్ని పోలీసుస్టేషనుకుపిలిచి అరెస్టు చేశారు. ఈవార్త తెలిసి 1000 మంది ప్రజలు తమ నాయకుని తీసుకువెళ్లుచున్న పోలీసు బస్సును అడ్డగించి విడిపించుకుపోయారు.

లాఠీలకు కళ్లులేవు

ఈ సందర్భంలో ఇప్పటికి సుమారు 100 మంది అరెస్టు చేయబడ్డారు.

*   *   *

28-7-48 న 100 మంది పైగా పోలీసులు నెల్లూరుజిల్లా కోవూరుతాలూకా ఇందుపూరు గ్రామంపై దాడిచేసి దుర్భాషలాడుతూ ప్రజలను కొట్టారనీ, యీ దాడులలో మునసబు,కరణంగార్లు, వేమారెడ్డి యలమందారెడ్డి, నూకలపాటి వెంకారెడ్డి, అనేవారు పోలీసులకు మద్దతుగా నిలబడ్డారని తెలుస్తోంది

*   *   *

28–7–48 తెల్లవారుఝామున పోలీసులు చినపాలెం, పెదపాలెం గ్రామాలపై దాడి చేసి, కమ్యూనిస్టుల, వారి సానుభూతిపరుల ఇండ్లు సోదా చేసి 5 గురను అరెస్టుచేసి దుగ్గిరాల జైలుకు తీసుకుపోయారని తెలుస్తోంది. ఎర్రజెండాను పీకమంటే పీక నిరాకరించినందుకు నారా శ్రీనివాసరావుగారిని యినస్పెక్టరు కొట్టినట్లు తెలుస్తోంది. యీ దాడులలో కాంగ్రెసువాదులు కూడ పాల్గొన్నారట

*   *   *

1–8–48 తేదీ అర్ధరాత్రి ఆంధ్రరాష్ట్ర

అధికారానికి చెవులులేవు

చేనేత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు మెట్ల వీరయ్యగారిని, దోవ ఆదినారాయణ(విద్యార్థి) పుక్కిల సుబ్రమణ్యం, మరి యిద్దరిని అరెస్టుచేసి తీసుకవెళ్లారు ఇందులో సుబ్రహ్మణ్యంగారిని విడుదల చేశారు. మిగతావారిని బందరు సబ్ జైలులో వుంచారట. **2–8–48** న ఆంధ్రా సిమెంటువర్కర్సు అండ్ టింబర్ డిపోను సోదాచేసి పోలీసులు లెనిన్, సుందరయ్య మొదలైన ఫోటోలను, పోస్టు కార్డులను తీసుకపోయారని పెడన ఫ్యాక్టరీవర్కర్సు యూనియన్ కార్యదర్శి తుమ్మల సూర్యనారాయణరావుగారు వ్రాస్తున్నారు.

*   *   *

2–8–48 న 60 మంది రిజర్వు పోలీసులు గుంటూరు తాలూకా ఆత్మకూరు గ్రామం మీద దాడిచేసి 20 యిండ్లను సోదాచేశారట. నిషిద్ధకరపత్రాలు ఏమీదొరకలేదట చిట్టేల నరసింహారావుగారు మొదలైన 14 మంది కమ్యూనిస్టు సానుభూతిపరులను అరెస్టుచేసి మంగళగిరి తీసుకుపోయి సాయంత్రానికి విడుదల చేశారట ఆకుల రామకృష్ణయ్య, పుట్టా కోటయ్యగార్లను రిమాండులో వుంచారట

*   *   *

3-8-48 న తలమంచి గ్రామంమీద పోలీసులు పెద్దపెట్టునదాడిచేసి తాలూకా కమ్యూనిస్టు నాయకుడైన జొన్నా కోటయ్యగార్ల తండ్రిని కొట్టి బూటుకాళ్ళతో తన్ని హింసించారని తెలుస్తోంది జిల్లానాయకత్వాన్నంతా పట్టించియివ్వమని ఆయనగారిని నిర్బంధించారనీ, తాలూకా రైతుసంఘం ఆఫీసులోని బీరువాలను, పెట్టెలను పగులకొట్టి నానా భీభత్సం చేశారని తెలుస్తోంది

*   *   *

శిక్షలు - విడుదలలు

25–7–48 న వంద్రె రామలింగయ్యగారిని రాజమండ్రిడిటెన్యూగా పంపారు మండవశీతారామయ్యగారి (పెదప్రోలు) భార్యను కొట్టారనే నేరం క్రింద 14 గురుపై పెట్టబడిన కేసులో 8 గ్గురు మినహాయించబడ్డారు మిగతా వారిలో 7 గురుకు 3 నెలలు 4 గురుకు 6 నెలలు శిక్ష విధించబడ్డది. వారిని రాజమండ్రి పంపారట నాగాయి తిప్పలో 11-7-48 న అరెస్టు చేయబడ్డ వారిలో 7 గురును విడిచి

(తరువాయి 17 వ పేజీలో)

చిన్న కథ

లోకరీతి

రచన.
"బోసు" LLB.

సాయంకాలం సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఎర్రటి లేత ఎండ చెట్ల సందుల్లోంచి మిల్లు గొట్టాంమీద పడుతూంది. నిశ్శబ్దంగా చచ్చిన ఏనుగులా పడివుంది బట్టలమిల్లు ఈ మిల్లు కూలీలు సమ్మె చేశారని, ఆ వేళ ప్రొద్దున్న కాల్పులు జరిగాయని, ఇద్దరు చనిపోయారని ఊరంతా తెలిసిపోయింది. ఇలాంటి ఉపద్రవం జరగడం ఈ ఊరికిదే మొదటిసారి

ఈ వార్త ప్రతివాడికీ గొప్ప ఆశ్చర్యం కలిగించింది - నాలుగు రోజులై సమ్మె జరగడం, గత రాత్రి పోలీసులు కూలీలు "లేబర్ లైన్సు"లో దెబ్బలాడుకోవడం, అందరూ విన్నారు. కాని ఎవరూ లక్ష్యపెట్టలేదు - తప్పు పోలీసులదని కూలీలు కూలీలదే తప్పని పోలీసువాళ్ళు అనుకున్నారు-అంతే-కాని ఈ రోజుమాత్రం జనం మిల్లుముందు తేనిటీగల్లా ముసురుతున్నారు పోలీసులు వాళ్ళని చెదరగొట్టేస్తున్నారు - జనం దొమ్మీగా వొస్తున్నారు, పోతున్నారు ఈ జనాన్ని అంటిపెట్టుకొని ఒక అరడజను సోడాషాపులు, టీ దుకాణాలు వెలిశాయి

"అయితే ఎందుకు కాల్చినారు, పోలీసోరు ?" అని అమాయకంగా అడిగాడు ఒక పల్లెటూరివాడు.

"కూలోళ్లు పని మానీశారెస్, బత్తెం సాలదని - పోలీసులకి కోపమొచ్చింది కాలిసేసారు అల్లరి ఆగ్రమం వొచ్చిందంటె మరి తిరుగేటి ?"అన్నాడు కోర్టుపనిమీద వచ్చిన మీసాలనాయుడు. "కూలిడబ్బు లడుక్కుంటే కాలిసేయాల్రా ? అల్లరి పడకపోతే పొమ్మనాల"

"అల్ల తగువేటో మనకేమెరికేన్" అంటూ పల్లెటూరి మీసాలనాయుడు, అందరూ చూసేటట్టు దర్జాగా సోడాతాగి, మీసాలు తుడుచుకుని వెళ్ళిపోయాడు.

"వెధవలు తిన్నగా వాళ్ళపనేదో వాళ్ళు చేసుకోవడం మానీసి, సమ్మెలేమిటి ? వాళ్ళ మొహంగాని, అయినా ఈ కమ్యూనిస్టులే తెచ్చి ఉంటారీ అల్లరి"అంటూ న్యూస్ పేపరు హెడ్ లైన్సు చదివి సంపాదించిన జ్ఞానాన్ని వెదజల్లేరు ఒక తక్కువ జీతపు చిన్న ఆఫీసరుగారు

"అవునండీ, వెధవలకి మాట్లాడితే కరువు భత్యం, జీతం, రేషన్లు, ఇదే అల్లరి డబ్బంటే, అంత చవగ్గా ఉంది వాళ్ళకి-" సిగరెట్టు దమ్ముతీసి అన్నాడు ఒక ఇంటరుమీడియట్ సెప్టెంబరు, పరీక్షకు వెళుతూన్న విద్యార్థి మొన్న సమ్మెలో అందరూచేరితే తనుకాలేజీలోకి వెళ్ళాడు అయినా సెప్టెంబరుకు వచ్చాడు తల్లిదండ్రులు తమ పుత్రవాడు ఏదో ఉద్ధరిస్తాడని ఎన్నో కష్టాలుపడి డబ్బు పంపుతూంటే, ఈ బుద్ధిమంతుడు, సిగరెట్లకీ, సినీమాలకీ నిరాఘాటంగా ఖర్చుపెడుతూ, డబ్బు విలువ బాగా తెలుసుకున్నాడు

"డబ్బు చవగ్గాఉన్నా, ప్రియంగావున్నా మాట్లాడితే సమ్మె చెయ్యాలని ఎందులో వ్రాసి ఉంది అయినా ఈ రోజుల్లో, కూలీలకి, రైతులకీ, స్టూడెంట్లకి అందరికీ పోలటిక్సే-"అని ఆర్గుమెంటు తీశారు. దొమ్మిలో తమ పార్టీని వెదుక్కుంటూ వచ్చిన ఒక ముసలి ప్లీడరుగారు -పోలటిక్సు ప్రజలందరిలోకి వెళిపోతున్నాయన్న భయం, పట్టుకున్న పెద్దలలో ఈయనొకడు కాబోలు"

"పోనీ సమ్మె చేసీగానేసర్రా, మరి అవతలోడి కష్టం, నష్టం సూడక్కర్లేదా? పోనీ గదా అని ఊరుకుంటాడు. అస్తమానం అదే పనా - పిల్లికి సెలగాటకం, ఎలక్కి ప్రాణసంకటం, అన్నట్టుందీల్లకి - ఆడు తలుసుకుంటే పోలీసుల్నేనా పిలిపిస్తాడు మిలిటిరేనా తెస్తాడు. శాతకాకకాదు మరి కష్టం, నష్టం ఆలోచించాలా ? అనుభవించనీ" అన్నాడు వ్యాపారిబిడ్డ బ్లేకుమార్కెట్టుచేసి ఒక లక్ష రూపాయల లాభంతో, గొప్ప ప్రపంచ జ్ఞానాన్ని, మంచిని, చెడ్డనీ త్రాసులోవేసి తూచగల అనుభవాన్ని సంపాదించిన, యుగపురుషుడు - కూలీల సమ్మెమీద తన జడ్జిమెంటు ఇచ్చేశాడు.

"అయినా అసలు కాంగ్రెసురాజ్యం వచ్చిన దగ్గరనుంచి మరీ అన్యాయమయింది లెండి అడిగితే ఇవ్వరూ, సమ్మెచేస్తే తంతారు. బుగ్రాంచుకుని అన్నీ భరించడమే దేశభక్తి వాళ్ళల్లో వాళ్ళు పదవులకోసం, తదితర లాభాలకోసం, తగువులాడుకోవడం కూడా దేశభక్తేనండి - కాని మనలాంటి వాళ్ళమేమైనా అడిగితే దేశద్రోహమండి-" అంటూ మనస్సులో ఉన్న బాధని వెళ్ళకక్కుకున్నాడొక ముసలి ఎన్ జి ఓ.

"వాళ్ళుచూర్ణంచేస్తారులెండి-మొన్ననే కదా వచ్చింది"అని దయతలచాడు కొంచెం ప్రాక్టీసున్న డాక్టరు

"కంట్రోళ్లు రెండు నిముషాల్లో ఎత్తి పారేశారుగా - ధరలు పెరిగితే జీతాలకోసం బత్తేలకోసం సమ్మెలుచేస్తే కాలుస్తారు పోనీ పరిశ్రమలు గవర్నమెంటు తీసుకోరాదూ - అదీ చెయ్యరు" - అన్నాడొక యువకుడు.

"నువ్వు సోషలిస్టువికాని, కమ్యూనిస్టువిగాని కాదుకదా కొంపదీసి — కొంచెం దూరంగా ఉండు నాయనా" అన్నాడు వ్యాపారి.

"అంత భయమయితే ఆంజనేయదండకం చదువుకోండి" అని నవ్వేడు మిల్లు గుమాస్తా-

"కంట్రోళ్ళు తీసేవలసిందే - కాని యీ వెధవ ఇనాంబిల్లేమిటి? బుద్ధిలేక" - అన్నాడు మళ్ళీ వ్యాపారి.

"రామాయణంలో పిడకల వేటలా ఇప్పుడెందుకొచ్చిందయ్యా దానిఊసు - నీ భూములేమైనా పోతున్నాయా" అన్నాడు యువకుడు.

(తరువాయి 16వ పేజీలో)

మద్రాసు ప్రభుత్వ విద్యా సంస్కరణలు

విద్యా సంస్కరణలు

"ప్రభుత్వం నేటి విద్యానిర్మాణ విషయాలలో తీసుకొన్న నిర్ణయాలన్నీ, ఉన్నతమైన ఆశయాలను ముందుంచుకొని చేసినవే" అని విద్యాశాఖా మంత్రి శ్రీ అవినాశలింగం చెట్టియార్ తననూ, తన విద్యాప్రణాళికను గూర్చి చెప్పుకున్నారు. "విజ్ఞానాన్ని, నాయకత్వాన్ని బోధించటం వెనుకటి విద్యావిధాన ఆశయంగాదు దాని ఆశయమల్లా క్రిందితరగతి ఉద్యోగుల తయారుజేయుటయే!" "దేశంలోని యువకులను ఉన్నతాశయాలుగలవారిగను, వృత్తికంతులుగాను తయారుజేయుట యీ ప్రణాళికయొక్క ఆశయం" అని విద్యామంత్రి నేడు తాను ప్రవేశపెట్టు విద్యాప్రణాళికలకు, వెనుకటి విద్యావిధానానికి యున్న భేదాలని ప్రకటించుకున్నాడు మరొకప్రక్క విద్యామంత్రిచే అమలుపరుపబడుచున్న చర్యలన్నీ అభివృద్ధి నిరోధక చర్యలనీ, ముఖ్యంగా సెకండరీ విద్యదశలో ఇంగ్లీషుకు, హిందీకి యిచ్చిన స్థానం, మాతృభాషద్వారా విద్యాబోధన జరగాలనే సూత్రాన్ని తిరస్కరించి ప్రాంతీయభాషనే నూతనపద్ధతి ననుసరించటం-యివన్నీ విద్యావిధానాన్ని దెబ్బగొట్టక తప్పదని - ముఖ్యంగా మాతృభాష అభివృద్ధిని నిరోధిస్తాయని అనేకవర్గాలు విద్యామంత్రి చర్యలను నిరసిస్తున్నారు నేడు విద్యామంత్రి మొత్తం విద్యావిధానాన్ని - ప్రాథమిక విద్యాదశనుండి, విశ్వవిద్యాలయ విద్యవరకు - మార్పుచేయుటకుప్రయత్నించక ఒక్క సెకండరీ విద్యావిధానాన్నిమాత్రం విడదీసి నూతన మార్పులుజేయప్రయత్నించటం రాష్ట్రవిద్యాభివృద్ధికి మార్గంగాదని, యీపంథా సెకండరీ, యూనివర్సిటీ విద్యల సంబంధాలలో అనేక గందరగోళాలు తెచ్చిపెట్టి, విద్యార్థులను అనవసరపు వ్యయప్రయాసలకు లోనుజేస్తుందని 6 వ ఫారంవరకు (12 సం వయస్సు నుండి 16 సం॥వరకు) ప్రతి విద్యార్థి నిర్బంధంగా నేర్చుకొనవలయును. ఇది మూడవ భాషక్రింద లెక్కింపబడును.

అంటే విద్యామంత్రిచేత ప్రవేశపెట్టబడిన విద్యా సంస్కరణక్రింద 11 సం ల వయస్సు వచ్చిననాటనుండి ప్రాంతీయభాష - హిందూస్థానీ లేక మరియొకభాష; 12 సం. నుండి అదనంగా ఇంగ్లీషు, మొత్తం మూడుభాషలు ప్రతి విద్యార్థి నిర్బంధంగా నేర్చుకొనవలసియుంది ఇదీ ప్రభుత్వంయొక్క నూతన విద్యావిధానంలోని వివిధ భాషలకు నిర్ణయించిన స్థానం.

ప్రభుత్వ వివరణ

ఇంత లేతవయస్సులో మూడుభాషలు బోధించటమేమిటి? అనే విమర్శకు సమాధానంగా విద్యామంత్రి యిలా జవాబిచ్చారు: "హిందీ తెలుసుకొనియుండటం కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు పొందుటకు ఉండవలసిన కనీస అర్హతలలో ఒకటి" కనుక భవిష్యత్తులో ఎవరూ కేంద్రప్రభుత్వ సర్వీసులకు అనర్హులవకుండా యుండునట్లు, యీ ఉద్యోగాలన్నీ హిందీ మాతృభాషగా గలవారే ఆక్రమించకుండా జాగ్రత్త వహించి, మన రాష్ట్ర విద్యావంతులకు తగిన న్యాయం కలుగజేయుటకు యీ నిర్ణయం చేయబడిందంటున్నారు

ఇక ప్రాంతీయభాష ఇచ్చటి ప్రజలభాష గనుక నిత్యవ్యవహారాలన్నీ ఇందులోనే జరగవలసియుండుటచేతను, చివరకు విద్యాబోధన గూడ యీ ప్రాంతీయభాషలో జరుగ నిర్ణయింపబడి యుండుటచేతను - దీనినిగూడ నిర్బంధంగా నేర్చుకోనాలని శాసింపబడిందంటున్నారు

ఇక ఇంగ్లీషు, ఇది అంతర్జాతీయభాష ప్రపంచంలో సంబంధాలు అట్టిపెట్టుకొనుటకు ఇంగ్లీషుతో పరిచయం అత్యవసరం కనుక భారతీయుల అభివృద్ధినికోరిఇంగ్లీషు గూడ నిర్బంధభాషగా నిర్ణయింపబడిందని మన విద్యామంత్రి మొదలు, ప్రధానినెహ్రూ వరకు కారణాలు చెపుతున్నారు విద్యామంత్రి స్థిరస్థాయినిజేయుటకు ప్రయత్నించుచున్నది స్పష్టమవగలదు.

ప్రభుత్వ ప్రణాళిక

1. సెకండరీ విద్యాకాలమంతటిలోను విద్యాబోధన ప్రాంతీయ భాషలో జరగాలి ప్రాంతీయభాష ప్రథమ భాషగా గుర్తింపబడుతుంది

2 హిందూస్థానీ మొదటి ఫారంలో ప్రారంభించి మూడవఫారంవరకు (11 సం॥ల వయస్సు నుండి 13 సం ల వరకు) పాఠశాలలో బోధించాలి. హిందూస్థానీ నేర్చుకొనుట ఎవరికైన అభ్యంతరమున్న మరి యే యితర భాషనైన, మరియొక దానిని నిర్బంధంగా నేర్చుకొనవలయును ఉదాహరణకు సంస్కృతం, ఉరుదూ, అరబిక్, పరిషియన్

: : మెరుగు

వగైరా ఈ విధంగా నేర్చుకొను భాష రెండవభాషగా పరిగణింపబడును.

3. ఇంగ్లీషు రెండవఫారంనుండి కొందరు విద్యావేత్తలు హెచ్చరిక జేస్తున్నారు

మరియొక ప్రక్క హిందీ బోధన పనికిరాదని రామస్వామినాయకర్ నాయకత్వాన మద్రాసులోను, తమిళజిల్లాలలోను బలమైన వ్యతిరేకతను ప్రభుత్వ విద్యావిధానముయెడ ప్రదర్శిస్తున్నారు. ఈ సమయంలో అనేక సంవత్సరములనుండి స్వతంత్ర ప్రజాస్వామిక విద్యావిధానం కావాలని పోరాటాలు జరుపుతున్న విద్యార్థుల దృక్పథమేమిటి? నేటి అవినాశలింగ చెట్టియార్ సంస్కరణలు విద్యార్థులను సంతృప్తి పర్చుతవా? ఇందుకు ప్రభుత్వ విద్యాపంధాను మొత్తంగా తీసుకొని వివరించవలసియుంది. ఈ వ్యాసంలో సెకండరీ విద్యాదశలో ప్రభుత్వ ప్రణాళికలోవివిధ భాషలకిచ్చిన స్థానాన్ని అది ఎంతవరకు సరియైనదో, కాదో తీసుకొని చర్చించుదాం దీనినుండే విద్యామంత్రి చెప్పే ఉన్నతాశయాలన్నీ నేటి ప్రభుత్వ ప్రణాళికలు సాధించగలిగేది లేక ఉన్నతాశయాల

సామ్రాజ్యవాద విద్యావిధానానికి

పేరుతో వెనుకటి విద్యావిధాన పద్ధతినే దొడ్డిగుమ్మంగుండా

పై కారణాలు, వివరణ పైకి విద్యార్థి యొక్క భవిష్యత్‌ను గోరీజేసినవిగా నచ్చ జెప్పుటకు బాగా ఉన్నవి కాని పై వాదలోని పటుత్వం కొంత లోతుగా ఆలోచించినగాని తేలదు. ఈ ప్రభుత్వ నిర్ణయాలలోని బలహీనతల పరిశీలించుటకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఎందరికి ఇవ్వ లదు? ఇంగ్లీషు అంతర్జాతీయభాషగా ఎవరికవసరం? మన సెకండరీ పాఠశాలలో ప్రవేశానికివచ్చు

పూత మాత్రమె

విద్యార్థులలో మధ్యలో స్వస్తి చెప్పక కనీసం 6 వ ఫారంవరకు విద్యను కొనసాగించువారు ఎంత సంఖ్యలో యుంటారు? మాతృభాషను గాక మరియొక భాషనుబోధించుటకు విద్యార్థికి కనీసముండవలసిన వయస్సెంత? మున్నగు విషయాలు చర్చింపవలసియుంది

ప్రభుత్వ వాదనలోని పస

వెనుకటి విద్యావిధానానికి, నేటి విద్య విద్యామంత్రి ప్రణాళికను ఆశయాలలో ఎన్ని బేధాలు విద్యామంత్రి ప్రకటించుకొనినా, మూలం మాత్రం ఒకటే వెనుక సామ్రాజ్య వాదులు కొంతకాలం విద్యావిధానాన్ని అంతటిని ఇంగ్లీషులోనే కొనసాగించారు మాతృభాషకు ముఖ్యస్థానం నిరాకరించి భాషల నభివృద్ధినరికట్టారు స్వతంత్ర ఉద్యమం బలపడి, మాతృభాషలో విద్యగరపాలనే ఆందోళన బలపడి కొద్దీ సామ్రాజ్యవాదులు తల లొగ్గ తప్పలేదు అందుచేత సెకండరీ విద్యావిధానంవరకు ప్రాంతీయ భాషలో బోధించే సావకాశమేర్పరచి, ఇంగ్లీషుకు ప్రాధాన్యత నటుకు అట్టిపెట్టారు. కళాశాలలలోని ఉన్నత తరగతులలో విద్య ఇంగ్లీషులోనే బోధించనారంభించారు యదార్థానికి నేటి విద్యామంత్రి సూచనలు జరిపినా, ఇదే పరిస్థితి కొనసాగుతుంది అదనంగా వచ్చిన దల్లా హిందీగానీ మరియొక భాషను నిర్బంధంగా నేర్చుకొనవలసియుంది అంటే నేటి ప్రణాళిక ప్రకారంగూడ సెకండరీ విద్యావిధానంలో మాతృభాషకు ప్రముఖస్థానం తిరస్కరింపబడుతుంది ప్రాంతీయ భాష పేరుతో మైనారిటీ జాతుల విద్యార్థుల విద్యావిజ్ఞానాన్నే దెబ్బగొట్టబడుతుంది (ఈవిషయంపైవివరాలకు-"నవయుగ" - జూలై 20 సంపాదకీయం చూడండి)

ఇక మాతృభాష, ప్రాంతీయభాష ఒకటైనను విద్యార్థులకుగూడ పెద్దఅభివృద్ధి నేటి ప్రణాళిక గూర్చలేదు. సెకండరీపాఠశాలలో ఇంగ్లీషును - హిందీనిగాని మరియొకభాషను నిర్బంధంజేసి విద్యార్థి మాతృభాషకు తగిన ప్రాముఖ్యత నివ్వుటలేదు. యదార్థానికి మాతృభాషను ఇంగ్లీషు - హిందీల మధ్యనుంచి మాతృభాషాభివృద్ధిని నేటి ప్రభుత్వప్రణాళిక అరికట్టుచున్నది. అంటే వెనుక సామ్రాజ్యవాదులు ఇంగ్లీషును ముందుకుతెచ్చి మాతృభాషను వెనుకకు నెడతున్నారు "నేటి విద్యాస్కీముకు వెనకటి విద్యాపద్ధతికి పెద్ద వ్యత్యాసంలేదు. నేటి ప్రణాళికను నూతన దృక్పథంనుంచి మాత్రం జూడవలసియుంది" అని విద్యామంత్రి వెనుకటి విద్యావిధానికి - నేటి తన ప్రణాళికకున్న సామ్యాన్నిగూడ చెప్పుకొన్నారు. ఏమిటి ఈ నూతన దృక్పథం? దేశంలో ఇంగ్లీషువాండ్లు పోయినా పరిపాలనా యంత్రంపై వాండ్ల కట్టుబాట్లు స్థిరస్థాయిగానే యుంచబడి వి. గనుక క్రింది తరగతులలోనే ఇంగ్లీషు వెనుకటివలెనే నిర్బంధం జేయబడింది కాంగ్రెస్ నాయకులు అధికారంలోనికి వచ్చారు గనుక "నూతన దృక్పథంతో" విద్యార్థి అవసరానవసరాలు గమనించక 11 సం. నుండి హిందీగూడ బలవంతాన విద్యార్థి నెత్తిన రుద్దబడుతుంది!

మాతృభాషను అరికట్టే బాధా

ప్రపంచంలో విద్యావేత్తలందరూ విద్యార్థి కనీసవిద్యార్హత కల్గియుండుటకు 7, 8 సం॥ల నిర్బంధ విద్య అత్యవసరమని, ఈ విద్యా కాలంలో (6 సం॥ లు నుండి 13 సం॥ వరకు) మాతృభాష తప్ప మరియే ఇతర భాష బోధించరాదని నేడు స్పష్టపరిచియేఉన్నారు కాని నేటి విద్యామంత్రి ప్రణాళికలో యీ 13 సం॥ వయస్సులోనే విద్యార్థిపై అదనంగా మరి రెండు భాషలు రుద్దబడుతున్నాయి 11, 12 సం॥ వయస్సులో విద్యార్థి యొక్క గ్రాహ్యశక్తి ఎంత? అదనంగా రెండుభాషలు ఈ వయస్సులో నేర్పిన విద్యార్థి మానసికంగా యీ బరువు మోయగలడా? అనే ఆలోచనే మన ప్రభువరేణ్యులకు కూన్యం. ఈ విషయాన నుండి తప్పించుకొనుటకు ఒకటి జాతీయభాషయని, మరియొకటి అంతర్జాతీయ భాషయని ప్రవచనాలు చెప్పుచున్నారు.

ఈ విషయంలో యీ జాతీయ అంతర్జాతీయ భాషలు ఎవరికి అసరం? అనే విషయాలను చర్చించవలసియుంది. నేడు సెకండరీ పాఠశాలలో జేరు విద్యార్థులలో నూటికి 60 మంది మూడవ ఫారముతోనో, లేక అంతకంటె ముందుగనో ఆర్థిక ఇబ్బందులతో విద్యకు స్వస్తిచెప్పుతున్నారు. వీరికి కావలసిన దల్లా నిత్యవ్యవహారాల నడుపుకొనుటకు భాషాజ్ఞాన మవసరం. ఈ కాలాన్ని మాతృభాషను, ఇతర శాస్త్రాలను వారికి నేర్పుటకు వినియోగించుటయే సద్వినియోగం చేయటం ఈ పద్ధతి మాతృభాషాజ్ఞానాభివృద్ధికితోడ్పడుతుంది విద్యార్థి మానసికంగా అనవసర బాధలకు లోనుగాకుండాయుటాండు కాని యీ మూడవ ఫారంలోపు నేర్చుకొను ఇంగ్లీషు, హిందీ, ఇతనికెలా ఉపయోగపడు నన్న సమస్యను వదలినా - యీ వయస్సులో నిత్యజీవన పరిచయంయుండని భాషను నేర్పినా తిరిగి రెండు సంవత్సరములలో నేర్చుకొన్నది గూడ మరచిపోవుట తథ్యం. ఇది అనేక పరిశోధనలుజేసి విద్యావేత్తలుచాటిన సూత్రం. మాతృభాషనుగాక మరియే ఇతర భాషను నేర్పవలయునన్నా కనీసవయస్సు 13 సం॥లు నిండియుండాలని వీరు నిర్ణయించారు

(తరువాయి 15 వ పేజీలో)

"నిర్బంధ విధానాన్ని సహించం"

జులై 29 న విద్యార్థుల వుద్ఘాటన

లాఠీచార్జీలు, దెబ్బలు, హింసాకాండ, అరెస్టులు నిత్యకృత్యాలయిపోయాయి. యే మూలచూచినా నిర్బంధ విధానం వికటాట్టహాసం చేస్తోంది పౌరసత్వహక్కులు మంట కలపబడుతున్నాయి. ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని నిరసించుతూ జులై 29న నిరసన సభలుజరపమని విద్యార్థి ఫెడరేషన్ పిలిపిచ్చింది ఆ పిలుపునందుకొని వివిధ ప్రదేశాల్లో విద్యార్థులు తమ నిరసనను తెలుపుతూ ప్రదర్శనాలు జరిపారు.

కాకినాడలో పట్టణవిద్యార్థిసంఘం అధ్వర్యాన విద్యార్థుల బహిరంగసభ జరిగింది. సభలో మదరాసు ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించుతూ, విద్యార్థి నాయకులైన తల్లాప్రగడ సత్యనారాయణ, పొన్నాడ సుబ్బారావుగార్ల నకారణముగ అరెస్టుచేసి నిర్బంధించినందుకు నిరసన తెలుపుతూ తీర్మానం అంగీకరించబడింది. సభలో కాంగ్రెసు విద్యార్థులు, ఏపక్షానికి చెందని విద్యార్థులు కూడ మాట్లాడారు. ప్రజారక్షణ చట్టసవరణ ఆర్డినెన్సు నమలుజరపడం జాతీయోద్యమ, ప్రజాభీష్టాలకు, ఆశయాలకు వ్యతిరేకంగా పోవడమేనని వారన్నారు తమ నాయకులను విడిపించుకోవాలనే పట్టుదలను విద్యార్థులు ప్రదర్శించారు.

పందిళ్ళపల్లి విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించుతూ తీర్మానించారు. అదే తీర్మానంలో పత్రికల వాక్స్వాతంత్ర్యాన్ని అరికట్టినందుకు, జైళ్ళలో భరద్వాజ్, కులకర్ని మొదలైన స్వాతంత్ర యోధుల మరణానికి కారణమయినందుకు విద్యార్థిహక్కులను గుర్తించకుండాహింసించుతున్నందుకు ప్రభుత్వంయెడ తీవ్ర అసమ్మతిని తెలపబడింది.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ పిలుపునందుకొని విజయనగర విద్యార్థులు ప్రభుత్వ నిర్బంధవిధాన్ని ఖండించుతూ బహిరంగ సభలో తీర్మానించారు. మధ్యయుగాల నైజాం నాజీ పాలనను అంతంచేయడానికి జరుగుతున్న పోరాటానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయం చెయ్యాలని యింకో తీర్మానం చెయ్యబడింది. నిరంకుశ ఆర్డినెన్సులను మద్రాసు ప్రభుత్వం వెంటనే వుపసంహరించి ప్రజల పౌరసత్వహక్కులను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని విద్యార్థులు కోరారు. సభ సోషలిస్టు యువకుని జాతీయ గీతంతో ప్రారంభమయి, తీర్మానాలంగీకరింపబడ్డ తరువాత సభ ముగిసింది.

నర్సాపురం విద్యార్థులు టైలరు హైస్కూలులో సమావేశమయి స్వతంత్రభారత దేశంలో విద్యార్థులపైన, ప్రజాఉద్యమాలపైన కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించుతున్న నిర్బంధ విధానాన్ని ఖండించుతూ తీర్మానించారు. నిర్బంధ విధానాన్ని వీడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. స్కూలు కమిటీవారి సంవత్సరం పెంచిన స్కూలు జీతాలను తగ్గించవలసిందిగా విద్యార్థులు రాయబారం వెళ్ళినా తగ్గించకుండా నిర్లక్ష్యం చేసిన విద్యాలయాధికారుల మొండితనాన్ని నిరసించుతూ, జీతాలు తగ్గించనియెడల విద్యార్థులందరు సమ్మెచేయుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు:

అవీ - ఇవీ

♦♦ లేఖ ♦♦

ఆర్యా,

గత 'నవయుగ' సంచికలో "కాంగ్రెసువాది" ప్రకటించిన లేఖలో తేలప్రోలులో అసలు కమ్యూనిస్టులుగాని, కాంగ్రెసువాదులుగాని లేరని ప్రకటింపబడినది. లోగడ ప్రజాశక్తి పత్రికల వార్తలబట్టి తేలప్రోలు కమ్యూనిస్టులకు బలమైన కేంద్రం అని తెలియగలదు. ఆ గ్రామంలో కమ్యూనిస్టులూ, కాంగ్రెసువాదులూ లేకపోవటం ఆశ్చర్యకరం. బహుశః అచ్చు పొరపాటేమో? ఇటువంటి పొరబాట్ల వల్ల అసలు వార్తలకే విలువ పోగలదని భావించుచున్నాను.

— పి. మునుస్వామినాయుడు

[లేఖలోని అంశాలకు లేఖకునిదే జవాబుదారీ. వాటికి సంపాదకవర్గం బాధ్యత వహించదు ఆ లేఖ (నవయుగ పదవ సంచికలో ప్రకటించబడింది) ఆంధ్రపత్రిక నుండి పునర్ముద్రింపబడినది. 'ఆంధ్రపత్రిక' నుండి అనే విషయాన్ని ఆ సంచికలో ప్రకటించనందుకు విచారించుచున్నాము—సంపాదకుడు]

విద్యార్థినాయకునిపై నిర్బంధం

తిరువూరు విద్యార్థినాయకుడు కొల్లా నరసింహారావుగారు యిలా తెలియజేయుచున్నారు:

"నాకు వచ్చే 'విశాలాంధ్ర' 'పీపుల్సేజ్' వగయిరా పత్రికలను పోలీసు ఇన్స్పెక్టరు తెప్పించుకుంటున్నాడని తెలుస్తోంది నారూమ్, పార్టీఆఫీసు, సబిన్స్పెక్టరు స్వాధీనపరచుకొని స్టేటుకాంగ్రెసు ఆఫీసు పెట్టించాడు. ఆవూరి హెడ్మాష్టర్ని నాకు టి సి; యివ్వకుండ టౌన్ కాంగ్రెసువాళ్ళు నిర్బంధించుతున్నారని వింటున్నాను."

ఒక ప్రక్క— స్వాతంత్రోత్సవాలు!
మరొక ప్రక్క— అరెస్టులు!

సత్తెనపల్లిలో	17
గుంటూరులో	5
గాజుల లంకలో	25
భట్లపెనుమర్రు	10
బెజవాడ	12

(సోషలిస్టులు, కమ్యూనిస్టులు)
వై. వి. కృష్ణారావుగారు,
(కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యదర్శి)
అరెస్టుచేయబడ్డారు.

స్వీకారం

విలాసిని 0—12—0
రచన. చెకోవ్
అనువాదం; విశ్వం

పేదరాలు 0—12—0
రచన; పెరాండిల్లో, మొరెట్టె, గోర్కీ
అనువాదం: విశ్వం

దొరుకుచోటు:
నవ్యసాహిత్యమాల, అనంతపురం

ఏరు దాటే టప్పుడు పడవ మల్లయ్య

స్టెర్లింగు గూడు పుఠాణి

* రచన: "పాణి" *

యుద్ధకాలంలో మనభారతదేశం బ్రిటన్‌కు యుద్ధానికి కావలసిన సరుకులు, ఆహారపదార్థాలు సప్లయిచేసే కేంద్రంగా వుపయోగపడింది. అప్పుడు మనకడుపుకొట్టి మనవద్ద పుచ్చుకున్న సరుకులకు, మనం చేసిన సేవలకు బ్రిటన్ రొక్కం చెల్లించలేదు. బ్రిటన్ మనవద్దనుండి వాటిని అప్పుగా పుచ్చుకొంది. అప్పుడు మనం పెట్టిన అప్పే యీ స్టర్లింగ్ నిల్వలు. వీటిని మనకు చెల్లించడం బ్రిటన్ విధి. నెలరోజులకుపైగా తీవ్రవాదోపవాదాలు, చర్చలు జరిగిన పిమ్మట, షన్ముగంచెట్టి తీవ్ర కృషిఫలితంగా బ్రిటిష్, ఇండియన్ ప్రభుత్వాల మధ్య "తృప్తికరమైన" ఒడంబడిక కుదిరినట్లు ప్రకటించబడింది. ప్రముఖ భారత కోటీశ్వరుడైన జి. డి. బిర్లా స్టర్లింగు నిల్వలలో కొంతభాగం కొట్టి (తగ్గించి) వేయకుండానే ఒడంబడిక కుదరడం ముదావహం అంటూ ప్రకటనచేశాడు. మనూసుబేదారు "కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుయిందని" వ్యాఖ్యానించాడు. మనదేశ క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పరిశీలించితే ఆ ఒడంబడిక నిజంగా "తృప్తికరమైన" దేనా అని ఆలోచించాలి. మనకురావలసినబాకీ అంతా వచ్చినట్లేనా? ఈ ఒడంబడిక ఎవరికిలాభం? దాని పర్యవసానం యేమిటి? అనే విషయాలు ఆలోచించాలి.

ఒడంబడిక వివరాలు

1. విభజనకు పూర్వం భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వం తాలూకువున్న యుద్ధ సామగ్రి నిల్వలను ఇతర సాధన సామగ్రిని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు గాను రూ 133 కోట్లు స్టెర్లింగు నిల్వలనుండి మినహాయించుకోబడతాయి.

2. ఇండియాలో పదవులనుండి రిటైరు అయిన బ్రిటిష్ వుద్యోగులకు భారత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యివ్వవలసిన పింఛనుల క్రింద రూ 224 కోట్లు మన నిల్వలనుండి మినహాయించుకోబడతాయి.

3. కరెన్సీనిధి (రిజర్వు) క్రింద మరో రూ 267 కోట్లు స్టెర్లింగు నిల్వలనుండి చెల్లువేసుకోబడతాయి.

4. ఈ ఒడంబడిక మూడు సంవత్సరాల వరకు అమలులో వుంటుంది. ఈ మూడు సంవత్సరాల కాలంలో బ్రిటన్ నూతనంగా రూ 106.5 కోట్లు విడుదల చేస్తుంది. ఇదిగాక నిరుడు విడుదలైన వాటిలో మనం వాడుకోకుండా మిగిలిన రూ 106.5 కోట్లు మొత్తం వుంది. అంటే మొత్తం 213 కోట్లు విడుదలవుతూంది. పై మూడు మొత్తాలవల్ల బ్రిటన్ మన స్టెర్లింగు నిల్వలనుండి మినహాయించుకున్న మొత్తం రు 624 కోట్లు. నాల్గవ మొత్తం క్రింద బ్రిటను ఇండియాకు నూతనంగా విడుదల చేసే మొత్తం రు 106 కోట్లు మొత్తం మన నిల్వలనుండి చెల్లువేసుకోబడిన మొత్తం రు 730 కోట్లు. ఇంకా మనకు రావలసిన మొత్తం రు 817 కోట్లు ఈ 817 కోట్లను బ్రిటను చెల్లిస్తుందనే గ్యారంటీ యేమీ యీ "సంతృప్తికర" ఒడంబడికలో లేదు.

ఆర్థికశాస్త్రవేత్త అయిన మనూ సుబేదారు కూడ అంగీకరించాడంటే వాటికి 133 కోట్లు చెల్లించడంకూడ ఎంత ఎక్కువో బోధపడుతుంది. అయినా విమానాశ్రయాల రూపంలోను, యుద్ధసామాగ్రులనుత్పత్తిజేసే ఫ్యాక్టరీలు, ఇతరపరికరాల రూపంలోనున్న యుద్ధ సామాగ్రుల నిల్వలను బ్రిటిషువారు భారతదేశాన్నుండి ఎలా తరలించుకుపోగలరు? ఈజిప్టు, ఇటలీ మొదలైనదేశాల్లో వారికున్న వాటిని వదలివేయలేదా? మన పరిశ్రమాభివృద్ధికి కావలసిన భారీ యంత్రాలను కొనుక్కోడానికి వుపయోగించుకునే నిల్వలను మిలటరీ స్టోర్సును జమకట్టుకోవడానికుపయోగించడం కన్న మోసం మరొకటి వుండదు. బ్రిటిషు ఆఫీసర్ల పింఛనులక్రింద రూ 224 కోట్లు చెల్లు వేసుకోబడ్డాయి. ఇండియన్ ఆఫీసర్లకు యిచ్చే పింఛనుల ప్రకారం లెక్కగట్టియిస్తే బ్రిటిషు ఆఫీసర్లకు యివ్వవలసిన పింఛను రూ 111 కోట్లకంటె మించదు. భారత ప్రజోద్యమాల నణచడానికై బ్రిటిషు సార్వభౌమునికి బంట్లుగా తోడ్పడ్డ బ్రిటిషు ఆఫీసర్లకు భారత ప్రజల సొమ్ము రూ 113 కోట్లు అదనంగా కట్టబెట్టడం భారత ప్రజల క్షేమాన్ని కోరేమంత్రి చెయ్యవలసిన పనిలేదు. కరెన్సీనిధి క్రింద మరో 267 కోట్లు చెల్లువేసుకోబడ్డాయి. ఈ విధంగా మన నిల్వలలో సగానికిసగం కొట్టివేయబడ్డాయి. ఇక మిగతా మనకు ముట్టవలసిన స్టెర్లింగు బాకీల విషయమై కామన్సులో మాట్లాడుతూ క్రిప్స వాటిలో కొంత భాగాన్ని కొట్టివేయగల అవకాశం లేకపోలేదన్నాడు. అంటే వచ్చే సంప్రదింపులలో "రెడ్డొచ్చె మొదలు" నాటకం ప్రారంభమవుతుందన్న మాట.

పరిశ్రమాభివృద్ధి సున్నా

ఈ ఒడంబడిక ప్రకారం మూడు సంవత్సరాలలోను కలిపి రు 213 కోట్లు విడుదల అవుతుంది. అంటే సంవత్సరానికి షుమారు రు 71 కోట్లు లభ్యమవుతాయి. మనదేశం పారిశ్రామికంగా అభివృద్ధి కావాలంటే సంవత్సరానికి కనీసం దీనికి మూడురెట్లు కావాలి.

ఆర్థికమంత్రి బుకాయింపు

మొత్తంలో సగానికి సగం మినహాయించుకోబడ్డా స్టెర్లింగు నిల్వలను యేమీ కొట్టివేయకుండానే రాబట్టుకున్నామని షన్ముగంచెట్టి బుకాయించుతున్నాడు. ఈ బుకాయింపు భారతప్రభుత్వం బ్రిటిషు సామ్రాజ్యవాదులతో పడిన అవమానకర రాజీని కప్పిపుచ్చుకోడానికి, తత్ఫలితంగా భారత ప్రజలకు జరిగిన మోసాన్ని, యీ ఒడంబడిక ఫలితంగా మన సంపదను దోచుకోడానికి బ్రిటనుకు యివ్వబడ్డ అవకాశాన్ని కప్పిపుచ్చుకోడానికిదక్క మరేమీగాదు.

ఈ తెరమరుగున జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకోడానికి తేబడేవాదనయేమిటి? ఖాతా పుస్తకాల ప్రకారం రూ 500 కోట్ల విలువగలిగిన యుద్ధసామాగ్రులను రు 133 కోట్లకు కొట్టివేయించుకున్నాము. అందువల్ల చాల లాభం సంపాదించాం. ఇదీ ఆర్థిక మంత్రి మనకు కలిగించె భ్రమ. ఈ యుద్ధసరకుల నిల్వలకు ఎక్కువధరలు కట్టారని బూర్జువా

ఇండియా నిల్వలకు తిలోదకం

"మీకు రూ॥ 71 కోట్లు కంటె ఎక్కువ యివ్వమని" బ్రిటను చెబుతున్నదంటే మన పరిశ్రమలు యింతకంటె యెక్కువ అభివృద్ధి కాకూడదని బ్రిటను హద్దులు నిర్ణయించుతోందన్న మాట. మన పరిశ్రమాభివృద్ధిపై బ్రిటన్ పరోక్షంగా వీటో ప్రయోగించుతోంది. మనం దేశాన్ని ముడిసరుకులు ఎగుమతి చేసే వలసగావుంచే ప్రయత్నంగాక మరొకటి గాదు.

"పడివుంటే వుండండి లేకపోతే నాశనంకండి"

బ్రిటన్ విడుదలచేసిన స్టెర్లింగు మొత్తాన్ని ఇండియా తనకు కావలసినంత భారీయంత్రాలను అమెరికానుండి కొనుక్కోవడానికి వీలు లేదు. ఎందుకల్లనంటే ఆ స్టెర్లింగు మొత్తాన్నంతటినీ ఇండియా డాలరులలోకి మార్చుకోడానికి సరిపడ డాలర్లను బ్రిటను, అమెరికాలు మనకు విడుదల చేయడంలేదు. డాలరు మారకంపైకూడ బ్రిటన్ హద్దుపెట్టింది. రు 20 కోట్ల విలువకు సరిపడ్డ డాలర్లను మాత్రమే విడుదల చేసింది. అదికూడ ఆహారపదార్థాలను (Consumer goods) కొనుక్కునేందుకే ఇండియా వినియోగించాలి. డాలరు మారకం మీద పెత్తనం అమెరికాది. బ్రిటన్ అమెరికా బంటు. స్టెర్లింగు నిల్వలన్నీ బ్రిటన్ గుప్పెట్లో వుండడంవల్ల, వాటివిడుదల బ్రిటన్ "దయ"మీద ఆధారపడివుంది. విడుదలైన స్టెర్లింగును భారీ యంత్రాలను కొనుక్కునేందుకు డాలరులలోకి మార్చుకొనడానికి అమెరికా దయ మీద ఆధారపడాలి. అంటే బ్రిటన్ - అమెరికాల రాజకీయ ఆర్థిక పాలసీలకు అనుగుణ్యంగా ఇండియా ప్రవర్తించితేనే బ్రిటిష్ కామన్ వెల్తులో ఇండియా వుంటేనే ఇండియాకు 'స్టెర్లింగు విడుదల' డాలరు "మారక సౌలభ్యం" లభ్యమౌతుంది. మనకు విడుదలైన స్టెర్లింగుల మొత్తంతో భారీయంత్రాలు కొనుక్కుని భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి కాకుండా అట్టిపెట్టడానికి మన దేశాన్ని కామన్ వెల్తులో వుంచడానికి అమెరికా బ్రిటనులు పన్నే కుట్రలలోని భాగమే యిది కూడాను. "లొంగివుంటే వుండండి. లేకపోతే నాశనంకండి" ఇదీ వారిపంథా.

స్టెర్లింగువిడుదల ఫార్సు

గత సంవత్సరం విడుదలైన రు 110 కోట్ల మొత్తంలోను షుమారు 4 కోట్లనే భారత దేశం వాడుకోగలిగిందంటే స్టెర్లింగువిడుదల ఎంతఫార్సో మనం గ్రహించవచ్చు. ఈ 4 కోట్లు మనకు రావలసిన వడ్డీలో మూడవ వంతు మాత్రమే. మనం 106 కోట్లు దాచుకోగలిగాముగదా అని మురిసిపోరాదు. మన దేశాన్ని బిచ్చమార్కెట్టుగా వుంచేందుకు అమెరికన్ - బ్రిటిష్ సామ్రాజ్యవాదులుచేసిన కుతంత్రాలలోని భాగమేయిది. మనం స్టెర్లింగులతో కావలసిన ఆహార పదార్థాలు, భారీ యంత్రాలను కొనుక్కోనీయక పోవడంవల్లే మనకు 106 కోట్ల రూ॥లు నిరుపయోగంగా వుండిపోయాయి. మనం స్టెర్లింగు విడుదల అవుతుందనే ఆశతో కామన్ వెల్తులో వుంటామని వారి ఆశ. బ్రిటను న్యాయతః మనకు భారీ యంత్రాలు సప్లయిచెయ్యాలి. భారీ యంత్రాలను సప్లయిచేయనని చెప్పకుండా బ్రిటను మన నిల్వలను అమెరికానుండిగాని, బ్రిటనునుండిగాని యంత్రాలు దిగుమతి చేసుకునేందుకు వీలులేకుండా చేస్తున్నది. దీనినే "నోటితో లేదనకుండా చేత్తో లేదనడం" అంటారు. పైపెచ్చు "విడుదలైన స్టెర్లింగుతో కొనుక్కుంటేఆహారపదార్థాలు కొనుక్కోండి. లేకపోతే నిరుపయోగంగా నిల్వచేసుకోండి." అని బ్రిటను మనలను ఆజ్ఞాపిస్తోంది.

షన్ముగంచెట్టి లొంగుబాటు

బ్రిటిషు, అమెరికను సామ్రాజ్యవాదుల మంచిని, సంపాదించేందుకుగాను ప్రభుత్వ ప్రతినిధి షన్ముగంచెట్టి భారత ప్రజలు రక్తం ధారబోసి కూడబెట్టిన స్టెర్లింగు నిల్వలలోని సగానికి సగం మొత్తాలను బ్రిటనుకు దానం చేసివచ్చాడు. డాలరు ప్రభావమెక్కువయిన యీరోజుల్లో బ్రిటను, అమెరికాలతో మంచి చేసుకోకపోతే తాము మార్కెట్లలోనుండి

ఏరు దాటిన తరువాత బోడి మల్లయ్య

యెక్కడ తరిమివెయ్యబడతామో అని భారత పెట్టుబడిదారుల భయం. సామ్రాజ్యవాదుల సహాయంలేనిదే తాము దోచుకోడానికివీలుగా విదేశాల్లో భారతపెట్టుబడిదారులకు మార్కెట్లుదొరకవు. స్టెర్లింగు బాకీల మొత్తాన్ని అసలుఫాయిదాలతో చెల్లించయంటే బ్రిటను, అమెరికాల దయ ఎక్కడ సన్నగిల్లుతుందో అని వాళ్ళభయం. కనుక "చచ్చినవాడిపెళ్ళికి వచ్చిందేచాలు" అన్న ధోరణిలో భారత బూర్జువావర్గ ప్రతినిధి చెట్టి బ్రిటిషు, అమెరికనుల ముందు లొంగుబాటు ప్రకటించాడు. మన పారిశ్రామికాభివృద్ధిని సామ్రాజ్యవాదుల దయాభిక్షాలమీద ఆధారపడేటట్లు చేసివచ్చాడు. లాభాలు దోచుకోడానికి బ్రిటను అమెరికాల దయా బిచ్చాలను సంపాదించుకోవడంలో ఆసియా పెట్టుబడిదారీవర్గాలు పడుతున్న పోటీలో ఇండియా మేటి అనిపించివచ్చాడు.

కొత్తరకపు సంకెళ్లు

బ్రిటిషు - అమెరికను పెట్టుబడిదారుల మంచిని, దయను సంపాదించుకోడానికై భారత పెట్టుబడిదారీవర్గం లొంగుబాటు ప్రకటించింది. తద్వారా మార్కెట్లు సంపాదించి ప్రజలను దోచుకోవడంలో సామ్రాజ్యవాదులతో భాగస్వామికావాలని ఆశించుతోంది. బూర్జువావర్గానికి అనుగుణ్యంగానే భారత ప్రభుత్వం "బ్రిటిషు కామన్వెల్తు"లో వుండటానికి దానిఅంతర్భాగమైన స్టెర్లింగ్ ఏరియాలోఉండటానికి అంగీకరించింది. బ్రిటిషు బూర్జువా వర్గానికనుకూలంగా భారతప్రభుత్వం పరిశ్రమలను జాతీయం చేయ నిరాకరించుతోంది. భారతదేశంలోని విదేశపెట్టుబడులకు పూర్తి రక్షణ యిస్తోంది. పైపెచ్చు మన పరిశ్రమాభివృద్ధికి ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదులు ఎన్ని ఆటంకాలు పెట్టినా నోరుమూసుకొని అంగీకరించింది. ఇదంతా భారత దేశాన్ని ముడిసరుకులు ఎగుమతిచేసే వలస దేశంగా, బ్రిటను - అమెరికాల మార్కెట్టుగా వుంచుతామని అంగీకరించడం దక్క వేరు గాదు. అంటే ఆంగ్లో - అమెరికన్

(మిగతా 19 వ పేజీలో)

సరిహద్దు ప్రజలు

[నైజాం సరిహద్దులలో యూనియన్ ప్రజలకు తగిన రక్షణ సౌకర్యాలు కల్గింపబడినవని నిత్యం మద్రాసు ప్రభుత్వం ప్రకటనలుజేస్తుంది కాని తాలూకా రైతుసంఘ కార్యదర్శిగారి ప్రకటన వేరు విషయాలను స్పష్టపర్చుతున్నది. ప్రభుత్వం యీ విషయంలో గల నిజాయితీని ప్రజలముందు రుజువు జేసుకొనడానికి యీ క్రింది ఘటనలపై విచారణ జరిపి ఇందుకు బాధ్యులను ప్రకటిస్తుందా?]

—సంపాదకుడు

నైజాం సరిహద్దు ప్రాంతమైన నందిగామ తాలూకాలోని పరిస్థితులగూర్చి తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ బుస్సం రామిరెడ్డిగారు యిలా తెలియజేయుచున్నారు:

"తెలంగాణాకు సరిహద్దునున్న నందిగామ తాలూకాలో గ్రామాల ప్రజలు తెలంగాణా ప్రజా పోరాటానికి సహాయపడుచున్నారు. కాందిశీకులకు తోడ్పడడం. ధాన్యం నిల్వ చేసుకొనే వసతులు కల్పించడం వగైరా చేస్తున్నారు. నైజాం నరకాసురునితో రాజీ జేసుకొన ప్రయత్నంచేసే యూనియన్ ప్రభుత్వానికి తెలంగాణా, యూనియన్ ఆంధ్రుల మధ్య సోదరభావం పెంపొందడం, పరస్పర సహాయంచేసుకొనేసాంప్రదాయాలు పెంపొందడం తలనొప్పి కలిగించింది. ఈ తాలూకాను కల్లోలితప్రాంతంగా ప్రకటించింది. సరిహద్దు అన్ని గ్రామాలలోను, ఫిర్కా కేంద్రాలలో పోలీసు క్యాంపులు నెలకొల్పింది. ఈక్యాంపులలోవున్న పోలీసులు యింతవరకు ఎక్కడా నైజాం పోలీసులతోగాని, రజాకార్లతోగాని తలపడి పోరాడిందిలేదు. దొడ్డదేవరపాడు గ్రామం (యూనియన్) సమీపంలో తుర్లపాడు (నైజాం) అనే గ్రామంకలదు. నైజాం పోలీసు రజాకార్లు 50 మంది వచ్చి గ్రామస్థులను హింసించి దోపిడీ చేస్తూవుంటే వున్న యూనియన్ పోలీసులు చూస్తూ కూర్చున్నారు. సరిహద్దులలోవున్న ఈయూనియన్ పోలీసు గ్రామాలలోని ప్రజల అనేక హింసల పెడుతున్నారు పాలు, పెరుగు కోసం నిర్బంధపెట్టడం, గ్రామాలపైబడి కోళ్లు ఎత్తుకపోవడం నిత్యకృత్యం.

యూనియన్‌లో దాచుకొన్న ధాన్యాన్ని వ్యవసాయ పనులకోసం రైతుల తిరిగి తీసుకోనివ్వడంలేదు. యూనియన్ గ్రామాలలో వుండి నైజాంలో పొలమున్న రైతుల అన్నపు మూటలుకూడా తీసుకుపోనివ్వడంలేదు. ఇందువల్ల వ్యవసాయం దెబ్బతింటున్నది.

ఈ నిర్బంధాలతోపాటు రైతు-కూలీ వుద్యమాలు బలంగావున్న గ్రామాలపైబడి ప్రజల తీవ్రహింసలకు గురిచేస్తున్నారు వీరుల పాడు, కోణతమాత్మకూరు, చెర్వుకొంపాలెం, పెద్దవరం గ్రామాలు చుట్టుముట్టి ప్రజలందరనరసబెట్టి లారీచార్జి చేశారు. ఈ 4 గ్రామాలలోనే మొత్తం 1200 మందిని కొట్టారు

చెర్వుకొమ్ముపాలెం

పెద్దవరం, చెర్వుకొంపాలెం గ్రామాలు ముక్త్యాల జమీందారువి. ఈ గ్రామాలలో గత 10 సంవత్సరాలనుండి రైతు కూలీలు తమ హక్కులకై పోరాడి విజయాలు సాధించారు.

పెద్దవరంలోని రైతులు కాంగ్రెసుకు ఓటు చేశారు, కాంగ్రెసులోనే వుంటూవున్నారు. జమీందారీ సమస్యలపై చెర్వుకొంపాలెం రైతులతో సహకరించి జమీందారుకు వ్యతిరేకంగా నిలబడుతున్నారు

దాడిసందర్భంలో పెద్దవరంలోనికాంగ్రెస్ రైతులనందర వరసబెట్టి కొట్టారు 8 మందిని అరెస్టు చేశారు.

చెర్వుకొంపాలెంలో ప్రథమంలో అందరనూ ఒకచోట చేర్చేదానికి ఒక వరస కొట్టారు 10 సం॥ దాటిన పురుషులలో దెబ్బలు తినని వారు లేరు. అందరూ ఒకచోట కూడగొట్టి 20 మంది పోలీసులు రెండు వరుసలుగా ఎదురుపడి నిలబడి ప్రజలమధ్యగాఒకొక్కక్కరిని నడువమన్నారు. మధ్యగావెళ్ళే ప్రతివారిని 20 మంది చింతబరికెలతో 20 దెబ్బలు వేశారు.

గ్రామ ప్రజానాయకుడైన గుణ్ణం రామిరెడ్డిగారి తల్లిని, భార్యను, చెల్లెలను బజారులో నిలబెట్టి లారీచార్జి చేశారు. 7 ఏండ్ల పసిపాపను నడిబజారులో పడవేసి కొట్టి "మీ నాన్న ఎక్కడ వున్నాడు చూపమన్నారు"

ఈ దాడిలో ముక్త్యాల జమీందారు ఏజంట్లయిన భోజిరెడ్డి, అనంతయ్య, వెంకయ్య (ఈ యిద్దరు గ్రాంటుమాన్యాలు పంతుళ్ళు) రామమూర్తి పోలీసుల వెంట వుండి ప్రజలను కొట్టించారు.

ఈ ముఠా ఇండ్లలోదూరి "సోదాలు" అనే పేరుతో రు 2500 లు విలువగలనగలు, నగదు దోచుకొన్నారు."

ఇట్లు,

కార్యదర్శి

నందిగామ తా॥ రై॥ సంఘం,

26–7–48

గాయపడినవారు	ఆరెస్టులు గ్రామాలు	ఆరెస్టులు ప్రజలు	లారీచార్జి గ్రామాలు	లారీచార్జి ప్రజలు	కేసులలో గ్రామాలు	కేసులలో ప్రజలు	డిటెన్యూలు	ఆస్తినష్టం
10	18	147	15	1200	15	16	7	4000
						15		1000
						81		5000
వీరిలో కాందిశీకులు								
	3	25					2	

సవరణ

18వ పేజీలో ప్రచురించబడిన బహిరంగలేఖను ఎ. కామేశ్వరరావుగారు వ్రాసినట్లు తప్పు ప్రకటించబడింది దాన్ని ఎ. వెంకటేశ్వరరావుగారు వ్రాశారు.

స్వవిషయం

సోదరీ సోదరులారా!

మన ఆర్థిక పరిస్థితులను పదేపదే అప్పీళ్ళు చేసినా మన ఏజంట్లు కదిలినట్లు లేదు. మన పత్రికకు షుమారు రు 2000 0-0 లు బాకీలు వున్నవి. రు 1000 లు బాకీలు ఆగిపోయిన ఏజన్సీలనుండి రావలయును. మిగిలిన రు 1000 లు ప్రస్తుతం పత్రికలు తీసుకొను ఏజన్సీలునడుపుతున్న వారివద్ద నుంచి రావలయును. ప్రస్తుతం మన పత్రికను బాకీలతోనే నడుపుతున్నాం.

రెండవ విషయం మన పత్రిక పెరుగుదలను గురించి ఆగిపోయిన ఏజన్సీలు నిర్బంధ విధానమును తట్టుకొని యిప్పుడిప్పుడే బయట పడుచున్నవి. అందులో నందిగామ తాలూకా ప్రథమ స్థానమలంకరించుతుంది. ఆ తాలూకా ఏజన్సీలు అన్నియిల్లా నడుచుటయే గాక శనగపాడు గుమ్మడదుర్రు లాంటి కొత్త గ్రామ ఏజన్సీలను గూడా వీరు నడుపుచున్నారు. తరువాత దివితాలూకాలో యిప్పుడే విద్యార్థుల కృషివల్ల చల్లపల్లి అవనిగడ్డ ఏజన్సీలు నడుచుచున్నది

సోదాలు ఎంత నిర్బంధ విధానాలనైనా ఎదుర్కొని పత్రికను నడుపుచున్నందుకు పై వారికి మా అభివందనాలు.

అంతేగాకుండా తూర్పుగోదావరి జిల్లాలో అంగర ఏజన్సీ సోదరుని ప్రత్యేకముగ పేర్కొనవలయును. ఈ సోదరుడు జులై మొదట సంచిక 20 కాపీలతో మొదలుపెట్టి ఇప్పటికి 125 కాపీలు తీసుకొని ప్రత్యేక కృషితో ఏజన్సీని నడుపుచున్నాడు

పోతే మన పత్రికను వెనుకకు లాగే ఏజన్సీలుకూడా లేకపోలేదు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాలలోని ఏజన్సీలు.

గుంటూరుజిల్లాలో రేపల్లె, నరసరావుపేట, అమృతలూరు, అద్దేపల్లి (భట్టిప్రోలు) లాంటి సెంటర్లకు పత్రిక ఆగిపోయిందంటే మన సోదరులు ఎంతబాధ్యతగా వున్నారో ఆలోచించండి. అంతేగాదు యింకా చిన్నచిన్న ఏజన్సీలు అట్లాగే కృష్ణా జిల్లాలోకూడా వీరులపాడు, పెదనగుడివాడ, అవనిగడ్డ, గన్నవరం, వుయ్యూరు, చిలువూరులాంటి ఏజన్సీలకు పేపరు వెళ్ళడములేదు

కనుక విద్యార్థియువజన కార్యకర్తలారా వెంటనే పై ఆగిపోయిన ఏజన్సీలను తిరిగి బాకీలుచెల్లించి పత్రిక నడిచేటట్లు కృషిచేయవలయును.

ఒక్క ఆగిపోయిన ఏజన్సీ లేకాదు మనకు క్రిందటి మార్చిలో దాదాపు 1000 చందాలుండేవి. యిప్పటికి 500 లకు పడిపోయినవి. కనుక ఏజన్సీల బాకీలతో చందాలను విరివిగా చేర్పించి మన పత్రికను స్వయం పోషకం చేస్తారని ఆశిస్తున్నాం అందుకుగాను బాకీలను చెల్లించాలి. చందాలను విరివిగాచేర్చాలి పై సోదరులను ఆదర్శంగా పెట్టుకొని కృషిచేస్తారని కోరుతున్నాం.

—మేనేజర్ "నవయుగ"

మద్రాసుకు

కాంగ్రెస్ గవర్నరు భావనగర్ మహారాజా!

ఆర్చిబాల్డ్ నై తరువాత మద్రాసుకు గవర్నరుగా భావనగర్ మహారాజా శ్రీ సర్ శ్రీకృష్ణసింహాజీని నియమించామని ఢిల్లీనుండి "స్వతంత్ర" ప్రభుత్వం ప్రకటించింది ప్రజాస్వామికవాదులూ, స్వతంత్రప్రియులూ యీ వార్తనువిని ఆశ్చర్యపోయారు. అసహ్యించుకున్నారు తెల్లదొరపోయి నల్లదొర గద్దె ఎక్కినందుకు ఏడవాలో నవ్వాలో తెలియక తికమకపడ్డారు కాని మద్రాసు 'ప్రజా' మంత్రిపుంగవులు ప్రజలందరితరఫునా మద్రాసులో కూర్చొని సంతోషిస్తున్నారు.

బ్రిటిషు బంటు నియామకం "అత్యంత సమంజసమని" ప్రకటించారు "ఒక సంస్థానాధీశుణ్ణి గవర్నరుగా నియమించడం ఆపదవికి హుందాతనాన్ని కలిగించగలదని, దూరదృష్టితోను, ఉత్సాహంతోను ఇండియన్ యూనియన్‌ను సమైక్యపరచడానికి పాటుబడ్డ సంస్థానాధీశుల సేవను ఈ విధంగా గుర్తించడం సముచితమేనని మంత్రివర్గంవారు అభిప్రాయపడుతున్నారు."

(ఆంధ్రప్రభ - 16-8-48)

ఇంతకంటే నైజాం నవాబును నియమిస్తే హుందాతన మెక్కువయ్యేదేమో! హుందాతనమంటే ప్రజాపీడనలో ఎవరు ఎక్కువ అన్నదా! సంస్థానాధీశులు "దూరదృష్టితో" తమ రక్షణకొరకు పెట్టుబడిదారీప్రభుత్వంతో చేతులు కలిపారు. కాని మంత్రులు దూరదృష్టితో" ప్రజాకంటకులను ప్రజలపై పాలకులుగా ఉండటానికంగీకరించారు. పళ్ళూడగొట్టుకోడానికి ఏరాయి అయితేయేం! ఉద్యమాలు కావలసినప్పుడు దేశభక్తులు, పాలకులు కావలసివచ్చినప్పుడు మహారాజులు, భేష్! భేష్!

వెంకట్రామన్ అరెస్టు

తమిళనాడు కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి కామ్రేడ్ ఎం ఆర్ వెంకట్రామన్ గారిని మాధవరం (మద్రాసు సమీపంలో)లో అరెస్టు చేశారు వీరికి ఆశ్రయమిచ్చిన నేరానికి 6 గురు తోళ్ళ కార్మికులను గూడ అరెస్టుచేశారు.

(9వ పేజీ తరువాయి)

మన విద్యామంత్రి ఈ సూత్రములనెల్లా ప్రక్కకునెట్టాడు. ఉన్నతాశయాలపేరుతో విద్యార్థి ఇన్ని భాషలు నేర్చుకొను మానసిక పటుత్వం పొందనిదే మొత్తం మూడుభాష

సంస్కృతం, అరబిక్, పర్షియన్, మున్నగు భాషలలో ఏదో ఒక దానిని చదువవలసి యుండి. కనుక మాతృభాష ప్రాంతీయభాష వేరయియుండే విద్యార్థికుటుకు తన మాతృ భాషను రెండవభాషగా చదవ వీలిస్తుంది.

మాతృభాషకు స్వస్తా?

లలో విద్యనేర్చుకొనమని ఆదేశిస్తున్నాడు ఇదిమాతృభాషాభివృద్ధిని ఉరికట్టుటకు వెనుకటి సామ్రాజ్యవాద విద్యావిధానమెలా పనిజేసినదో, నేటి చెట్టియార్ ప్రణాళిక అదేపని నిర్వహిస్తోంది.

హిందీ నిర్బంధం గాదూ?

నేటి పరిపాలకులు హిందీ, ఇంగ్లీషుల ప్రాధాన్యంగూర్చి ఎంతజెప్పినా, మూడవ ఫారము వరకయినా విద్య పొందనివానికి ఇంగ్లీషు, హిందీలతో పనేమిటి? వీరు ఏ కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో చేరనున్నారు? స్థానిక పరిపాలన ప్రజలభాషలలో కొనసాగించి స్థానిక ప్రజలభాషలను కోర్టులలోను, యితర వ్యవహారములకు అనుకరించవలసినకాలం రాలేదా? లేక మన పరిపాలకులు సామ్రాజ్యవాదులు ఇంగ్లీషు పెత్తనాన్ని కోర్టులు - యితర ప్రభుత్వ యంత్రంలో స్థాపించినట్టు వీరు హిందీ పెత్తనాన్ని అంటగట్టనున్నారా? లేనిది 11 సం. లప్పుడు హిందీ నేర్పడమెందుకు? ఇది ఏరూపంలో వచ్చినా మాతృ భాషాభివృద్ధిని అరికట్టుటకు, పరాయిభాషల పెత్తనాన్ని విద్యార్థి మనోవికాసాన్ని అరికట్టుటకు మాత్రమే తోడ్పడగలదు.

నేటి విద్యామంత్రి ప్రణాళికల ప్రకారం మాతృభాషను వెనుకకునెట్టి, హిందీ, ఇంగ్లీషు నిర్బంధం కొనసాగింపబడుతున్నా విద్యామంత్రి హిందీని, నిర్బంధభాషగా నిర్ణయించలేదుగదా అని జవాబిస్తున్నాడు. ఈయన చెప్పేదల్లా మీరు హిందీ అనవసరమైన వేరొక భాషను తీసుకొనమని, కాని, యీవయస్సులో (11,12 సం॥లు) రెండుభాషలు అదనంగా బోధన పనికిరాదనే ప్రశ్నకు జవాబు లేదు. హిందీ చదవద్దనుకొన్న,

తక్కిన విద్యార్థులెల్ల, సంస్కృతం, అరబిక్, పర్షియన్, మున్నగుభాషలు తమ జీవితానికి నిరుపయోగమని గుర్తించి హిందీనే తీసుకొని తీరుతారు కనుక హిందీ రెండవభాషక్రింద; వేరు గత్యంతరంలేక, జరుగుతుంది. దీనిని ప్రభుత్వం నిర్బంధ బోధన కాదని బూకరించి ఫలితమేమిటి?

రెండవ భాష ఎప్పుడు?

సక్రమ విద్యావిధానంలో విద్య మాతృ భాష బోధింపబడాలని, కనీసం విద్యార్థికి 13 సం॥లు నిండనిదే వేరొకభాష బోధించరాదని పైన వివరింపబడింది వివిధ దేశాలలోని విద్యావేత్తలు సంవత్సరాలు పరిశోధనలుజేసి సాధించిన అనుభవంతో వీరీ నిర్ణయానికి వచ్చారు దీనితోపాటు గుర్తించవలసినది ఏవిద్యార్థిని మాతృభాష మినహా మరి యే ఇతర భాషను నేర్చుకొనమని నిర్బంధించరాదు ప్రతి వ్యక్తి తన అవసరాలనుబట్టి యితర భాషలు నేర్చుకుంటాడు. దీనికి ప్రభుత్వ నిర్బంధ మెందుకు? ప్రభుత్వ బాధ్యత 4, 5, 6 ఫారములలో విద్యార్థి

హిందీ నిర్బంధం కాదా?

కోరిన రెండవ భాషను నేర్పుటకు అనువైన వీలును కల్గించుటయే. . . .

వివిధ భాషలు వివిధ జాతులు ఒకే దేశంలో నివసిస్తున్నప్పుడు ప్రభుత్వ భాషను నిర్బంధంగా చెప్పనవసరంలేదా? అని ప్రశ్నిస్తారు మన విద్యామంత్రులు! ప్రభుత్వ భాషతో అవసరమున్నవారు నేర్చుకొంటారు. అవసరమైనవారికి నిర్బంధంతో బోధించి ఫలితమేమిటి?

ఈవిషయంలో ప్రపంచంలోకెల్లా ఆదర్శ విద్యావిధానం భారతదేశంవలె వివిధ జాతుల భాషల సమస్యగల్గియున్న సోవియట్ యూనియన్ మన మాదర్శంగా తీసుకొనవచ్చు "సోవియట్‌లో బాలబాలికలకు విద్య ఏ రాష్ట్రంలోనైనను మాతృభాషలో బోధిస్తారు. రష్యన్ మాతృభాషగాని విద్యార్థులకు నిర్బంధంగా రష్యన్ నేర్పరు. కాని రష్యనేతర విద్యార్థులుగూడ ప్రభుత్వ భాషయైన రష్యన్‌ను నేర్చుకొనుట వారి బాధ్యత" (అలెగ్జాండర్ వజెనసెన్‌స్కీ రష్యన్ విద్యామంత్రి)

14–16 సం॥ల వయస్సులో అనగా 4, 5, 6 ఫారములలో విద్యార్థికి మాతృభాషగాక మరి ఏఒక్క భాష నేర్పుట ఉత్తమంగాని - యీ కాలంలో అనేక భాషలు నిర్బంధంగా నేర్పుటగూడ సవ్యమైన పంథాగాదు. ముఖ్యంగా నేడు ఇంగ్లీషు అంతర్జాతీయ భాషయని చెప్పుతూ - ఇంగ్లీషు మూడవఫారంలోపు నిర్బంధంగా బోధించబడడమెందుకు? హిందీ ప్రభుత్వ భాషయైనప్పుడు విద్యార్థులు వారి అవసరాలనుబట్టి అనేకమంది హిందీ చదువుతారు. ఇంగ్లీషు ముఖ్యంగా ఉన్నత విద్యను కొనసాగించెడివారికి పరిశోధనకొరకు ప్రత్యేక శాస్త్రవిద్యల జదువువారికి, ఇతర దేశములతో వ్యాపార, శాస్త్రసంబంధములు పెట్టుకొనువారికి అవసరం. అట్టివారు 14 సంవత్సరముల వయస్సు తర్వాత చదువుకొనదలచిన, అవసరమైన సావకాశాలను మాత్రం ఏర్పరచుట ప్రభుత్వ కర్తవ్యం.

నేటి విద్యామంత్రి ప్రణాళికలలోని యీ తీవ్రలోపాలను సవరించకుండాయున్న, హిందీ ఇంగ్లీషుల పెత్తనం స్థాపితంజేయుటకు మాతృ

మిగతా 16 వ పేజీలో

* * * 15 వ పేజీ తరువాయి * * *

భాషాభివృద్ధిని వెనుకకు నెట్టుటగాగలదు సామ్రాజ్యవాదులు ఇంగ్లీషుద్వారా దేశ భాషాభివృద్ధిని అరికట్టినట్లే నేటి యీ కాంగ్రెస్ మంత్రుల ప్రణాళికగూడ మాతృభాషా విజ్ఞాన అభివృద్ధికి తీరనిఅపచారంచేయనున్నది అంటే వెనుకటి విద్యావిధానానికి తనప్రణాళికకు ఆశయాలలో భేదమని విద్యామంత్రి చెప్పుతూ - సామ్రాజ్యవాద విద్యా ప్రణాళికకే స్వాతంత్ర్య మెరుగులు బెట్టుట జరిగింది. మాతృభాషాభివృద్ధిని - ఆంధ్ర విజ్ఞాన వికాసాన్ని కోరే ప్రతి అభివృద్ధి కాముకుడూ ప్రభుత్వ యీ విద్యాప్రణాళికను - భాషా పంథాను నిరసించుట తనకర్తవ్యంగా గుర్తించవలసియుంది. ఆంధ్ర విద్యార్థులు తాము కోరిన స్వాతంత్ర్య విద్యావిధానమిదిగాదని - తాము తిన్న లాఠీదెబ్బలు, కార్చిన రక్తపు బొట్లు, యీబూటకపు సంస్కరణలకుగాదని ప్రకటించవలసియుంది

— మాతృభాషలో విద్యగరపాలి.

— హిందీ, ఇంగ్లీషు నిర్బంధబోధనను తొలగించాలి

— 11॥ సం లు నిండనిది మాతృభాష మినహా మరియే యితరభాష బోధించరాదు.

— ప్రజాస్వామిక విద్యావిధానం నెలకొల్పబడాలి.

[7వ పేజీ తరువాయి)

"అదొచ్చినప్పుడు సంగతి - ఇంతవేగం వొచ్చేటట్టు లేదులెండి" - అంటూ ఓదార్చేడు సెట్టిగారి పురోహితుడు.

"అది వొస్తుందని నాకు నమ్మకంలేదులే - కాంగ్రెసువాళ్ళకి మాత్రం మంచీ చెడ్డా తెలీదా ? అయినా ఒక్క ఇనాందార్లవీ జమీందార్లవీ లాక్కోడమేమిటి-లాక్కుంటే అందరివీ లాక్కోవాలి" - తనది పోతున్నదనే విచారం కంటే తక్కినవాళ్ళది పోలేదనే విచారం ఎక్కువయింది సెట్టిగారికి—

దూరం నుంచి కూలీలు "స్వతంత్రభారత్ కీ జై" అంటూ జెండాలుపట్టుకుని చెరువుప్రక్కనుంచి శవాలను మోసుకువెళ్తున్నారు

"ఎంతమంది చచ్చిపోయారు, కర్రలేమైనా పడతాయేమో" అంటున్నాడు కర్రల డిపో మేనేజరు బంట్రోతుతో-

"ఆల్లని కాల్చరుబాబూ, పాతిపెట్టేస్తారు కాబోలు" - అన్నాడు వ్యాపారి.

"లేదు కాలుస్తారనుకుంటాను - నేను వెళ్ళి కొంత కర్మ నడిపించాలి, వస్తాను" - అంటూ వెళ్ళేడు పురోహితుడు కూలీలకి తిండిలేకపోతే లోకానికవసరంలేదు - కాని కర్మ చెయ్యకపోతే మాత్రం ఊరుకోదు -లోకంలో మానవత్వాన్ని జయించిన మహానుభావులు వీళ్ళు ప్రపంచంలో ఎన్ని అన్యాయాలు, దౌర్జన్యాలు, కుట్రలు, ఖూనీలు జరిగినా వాటితో సంబంధంలేకుండాచరిస్తూ వీలైనంతమట్టుకు వాటిని తమ లాభాలకి ఉపయోగించుకుంటూ నడుచుకోగల ఈ లోకాతీతులను, ఈ మిల్లు కూలీల చావులు ఏమీ కదిలించలేకపోయాయి-

సాయంత్రమయింది - జనం ఇళ్ళకు వెళ్ళిపోతున్నారు - కష్టాలు అనుభవిస్తున్నవాళ్ళు సానుభూతినిచూపిస్తూ విచారించారు. కష్టాలు తెలియనివాళ్లు కూలీలను తిట్టేరు—

దూరాన్న చెట్టు క్రింద భగవంతుడిని ప్రార్థించుకుంటూ కళ్ళనీళ్లు తుడుచుకుంటూన్న ఒక ముసలమ్మని ఒక చిన్న కుర్రవాడొచ్చి చెయ్యిపట్టుకొని గుడిశల్లోకి తీసుకుపోయాడు. నిశ్శబ్దాన్ని, చీకటిని చీల్చుకుంటూ స్త్రీల ఏడుపులు గుడిశల్లోంచి వినిపిస్తున్నాయి

(6వ పేజీ తరువాయి)

పెట్టారు భర్తనెనుమర్రు కుసంబంధించి వారిని 11 మంది విడుదల చేయబడ్డారు

19-7-48 న కొక్కిలిగడ్డలో 6 గురు విడుదల చేయబడ్డారు అరోజునే పరమేశ్వరరావు, శంకరరావుగార్లు అరెస్టు చేయబడ్డారు.

* * *

కొండెవరంపై మూడుసార్లు దాడి

పిఠాపురం తాలూకా (తూర్పుగోదావరి జిల్లా) కొండెవరంలోనున్న గ్రామోపయోగమైన చెరువుకోసం గ్రామ ప్రజలకు, జమీందారు ఏజంట్లకు సంవత్సరం నుంచి పోరాటం సాగుతోంది. తాలూకా రైతుసంఘాధ్యక్షులైన మేడిశెట్టి ధర్మరాజుగారి యింటిమీద రెండుసార్లు పోలీసులు దాడి చేశారు ఆయన ఆచోకీ కనుపించకపోవుటచే యింట్లోని సామానులను చిందరవందరచేసి, స్త్రీలను నానా దుర్భాషలాడారట మూడవసారి పిఠాపురం సబిన్స్పెక్టరు పోలీసుబలగంతో గ్రామంపై దాడిచేసి, అప్పటికి చెరువులో బట్టలు వుతుకుకొనుచున్న రజకుల నూతులను పూడ్పించడమే గాకుండా, వారి బండలను, బానలను, నూతిలో పారవేయించారట.

(23-7-48)

బాపట్లతాలూకాలో పోలీసు నిర్బంధ విధానం

జూపూడిలోని రోమన్ కాథలిక్ కవులు భూముల తగాదాల సందర్భంలో యీ ఏరియాలోని జూపూడి, గోళ్ళమూడిపాడు, మన్నవ, తాడిపర్రు గ్రామాలమీద పోలీసు దాడులు తరచుగా జరుగుతున్నాయి. ఇంతవరకు జూపూడిమీదనే మూడుసార్లు రిజర్వు దాడులు జరిగాయి. ఈ దాడుల సందర్భంలో పై గ్రామాలలో షుమారు 70 మందివరకు అరెస్టులు చేశారు. గోళ్ళమూడిపాడు గ్రామంలో గ్రామపార్టీలలో నివ్వతిరేకులనుకూడా కమ్యూనిస్టులని కాంగ్రెసువాదులు అరెస్టు చేయించారు. ఈ ఏరియా మొత్తంమీద 4 కేసులు - వలంటీరు పెరేడులో పాల్గొన్నారని 72 గురిమీద, రెండు ఘర్షణల సందర్భంలో 88 మందిమీద, సెక్యూరిటీ కేసులో 70 మందిమీద, మొత్తం 4 కేసులలో షుమారు 230 మందిమీద కేసులు పెట్టారు.

మాచవరం:— వ్యవసాయ కూలి సమ్మె సందర్భంలో మొత్తం 80 మందిమీద 107వ సెక్షను క్రింద కేసు పెట్టినట్లు తెలుస్తోంది

నర్సాయపాలెం — 144 సెక్షను ధిక్కరించటానికి ప్రయత్నించారని, పోలీసులు దాడిచేసి 4 గుర్ని అరెస్టుచేశారు. ఇందులో 60 ఏండ్ల వృద్ధుడ్నికూడా అరెస్టుచేశారు ఇదే కేసులోవున్న నలుగురికోసం గ్రామం మీద దాడిచేసి శ్రీ మోహన్ను అరెస్టుచేశారు పోలీసు దాడి వస్తుందని వార్త అందించటానికి గ్రామంలోనికి పోతున్నాడనే నెపంమీద ఒక చిన్నవాడ్నికూడా ఆపి అరెస్టుచేశారు గ్రామమునసబు నాగునాయుడి ఎవరో పీకివేశారు. ఇంకేముంది అదునుదొరికిందని కమ్యూనిస్టుల మీద పై నేరం మోపుతూ రిపోర్టు యిచ్చినని తెలుస్తుంది.

దగ్గుమాలపల్లి కూలీలు, నారుమళ్ళ జీతాలు పెరగాలని చేసిన సమ్మె సందర్భంలో పోలీసులు పల్లెమీద దాడిచేశారు 107 సెక్షను క్రింద 13 గ్గురిమీద కేసు పెట్టినట్లు తెలుస్తుంది

చీరాల — ఇదివరలో ఐ. ఎల్. టి. డి. కార్మిక పేటలమీద రిజర్వు దాడులు కేంద్రీకరించి జరిగాయి యూనియన్ ముఖ్యులను పట్టుకొని కొట్టి వదలడంకూడా జరిగింది ఒక కేసుకూడా నడుస్తుంది ప్రస్తుతం నలుగురు యూనియన్ వర్కర్లను స్టేషన్కు రమ్మనమని పోలీసులు తిరుగుతున్నారు

ఈ నెల మొదటివారంలో వేటపాలెం, పర్చూరు, బాపట్ల, నర్సాయపాలెం, తాడిపర్రు గ్రామాలలో పోలీసులు దాడిచేసి, సోదాలు చేశారని తెలుస్తోంది

విద్యార్థి కార్యకర్తలకు

మీ యూనిట్లలోని సభ్యత్వ వివరాలు, మీ కార్యకలాపాలను గూర్చిన రిపోర్టులు రెగ్యులర్ గా పంపాలి. 'నవయుగ' బాకీలు వెంటనే చెల్లించేటట్లు చూడండి చందాదారులను చేర్పించండి

యువజననాయకునిపై నిర్బంధం

★

పత్తికొండతాలూకా యర్రగుడి గ్రామంలో స్కూలు లేనందున యువజన సంఘం ఒక స్కూలు నడుపుతున్నది అందులో 80 మంది పిల్లలు విద్య నేర్చుకొంటున్నారు ఇది చూచి సహించలేక కొంతమంది స్వార్థపరులు ఇచ్చిన రిపోర్టుల నాధారంగా చేసుకొని ప్రభుత్వం స్కూలు నడుపుతున్న ఉపాధ్యాయునివద్దకు సబిన్స్పెక్టరు పోలీసులు కలిసివెళ్ళి "యర్రగుడిలో చదువు చెప్పను, అవూళ్ళో కాపురం కూడా వుండను" అని స్టేటుమెంటు ఈయమని వత్తిడిచేయగా, ఆ ఉపాధ్యాయుడందుకు అంగీకరించలేదట దానిపై పోలీసులు ఆ ఉపాధ్యాయుని బూటుకాళ్ళతో తన్ని స్టేటుమెంటు వ్రాయించుకొని విడచిపెట్టినట్లుగా తెలుస్తోంది

* * *

7-8-48 న నెల్లూరుజిల్లా కోవూరు పుంగూరు గ్రామంపై పోలీసులు దాడిచేసి కమ్యూనిస్టులనే అనుమానంపై 5 గురు అమాయక గ్రామస్తులను లాఠీలతో క్రూరంగా కొట్టారు కె వెంకయ్య బి కృష్ణారెడ్డిగార్లకు తీవ్రమైన గాయాలు తగిలాయి వీరిలో మిగతా ముగ్గురుకు రాజకీయాలతో సంబంధమే లేదు అమాయక రైతులు ఆదిశేషయ్యగారు అనే స్థానిక స్కూలు టీచరుకూడ వున్నారు

* * *

4-8-48 న తుమ్మలావ కమ్యూనిస్టు నాయకుడైన వాసల్లి వీరాస్వామిగారిని ఏ కారణంలేకుండానే అరెస్టు చేసినట్లు తెలుస్తోంది మునిసిపల్ కమీషనరీగారు చెప్పినప్రకారం తుమ్మలావ ప్రక్కన వేసుకొన్న యిండ్లను తీసివేయాలని రాజమండ్రి మునిసిపలిటీ చేసిన తీర్మానాన్ని ఖండించుతూ ప్రచారంచేయడమే యీయన అరెస్టుకు కారణమైనట్లు తెలుస్తోంది

బహిరంగ లేఖ

గుంటూరుజిల్లా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్లయిన గుమ్మడి శీతారామయ్య, వాసిరెడ్డి వెంకయ్యగార్కి,

అయ్యా,

మీ అధ్యక్షతను లోగడ గుంటూరులో సమావేశమై గుంటూరు తాలూకా కిసాన్ కాంగ్రెస్ వర్కర్ల సమావేశములో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకులు గుంటూరు జిల్లా పెదవడ్లపూడి, నూతక్కి, చిర్రావూరు, గుండిమెడ మధ్యగల సరివితోటలలో గుబురు ప్రదేశములలో యుంటూ నైజాం కమ్యూనిస్టులకు బాంబు ప్రేలుడు పదార్థములను సమకూర్చుచున్నారనియును, దీనికి నిదర్శనము నంబూరువద్ద ప్రేలిన బాంబు కారణంగా ప్రజలు భయభీతులు చెందుచున్నారు కాబట్టి సదరు ప్రాంతము కల్లోలిత ప్రాంతముగా ప్రకటనచేసి, మల్బార్ స్పెషల్ పోలీసులను యిచ్చుటవు చేయవలసినదిగా మద్రాస్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించితిరి. మీ తీర్మానమును చూచి సదరు గ్రామ ప్రజలు ఆశ్చర్యపోయిరి. మీరు కోరుటయే తడవుగా ఆలోచన లేకుండా మద్రాసు కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఐదువందల మంది రిజర్వున (500) 30లారీలతో ఆగస్టు1వ తారీఖున తెల్లవారుజామున 4½ గంటలకు పెదవడ్లపూడి, నూతక్కి, చిర్రావూరు, గుండిమెడ, నంబూరు, ఆత్మకూరు, మంగళగిరి, సిమెంటు ఫ్యాక్టరీలపై నాకేపర్యాయము ప్లాన్ ప్రకారము దాడి జరిపించినది. యీ దాడిలో ఎంతమంది కృష్ణాజిల్లా రహస్య నాయకులు దొరికినారు? నైజాం కమ్యూనిస్టులకై సేకరించుచున్నటువంటి బాంబు ప్రేలుడు పదార్థము ఎన్ని పౌనులు దొరికినది? ఎన్ని మారణ ఆయుధాలు దొరికినవో? మీరు గుంటూరుజిల్లా ప్రజలకు సమాధానము చేయవలసియున్నది? మీ తప్పుడు ప్రకటనలకు ప్రజలు విలువనియ్యరు. మీరు ప్రజలు కమ్యూనిస్టు దురంతాలువల్ల భయపడుచున్నారని మొసలి కన్నీళ్లు కార్చితిరి.

ప్రజలు భయపడేది కమ్యూనిస్టులవల్ల కాదు. మీవల్ల మీ తప్పుడు ప్రకటనలు నమ్మి గ్రామాలపై రిజర్వు పోలీసులచేత దాళ్ళు చేయించుచున్న కాంగ్రెసు ప్రభుత్వమును చూసి భయపడుచున్నారు. కాని ప్రజలు మీయొక్క యీ ప్రజాసేవను వేనోళ్ళ శాపనార్థాలతో దీవించుచున్నారు. ఈ దీవనలతో వర్ధిల్లండి.

ఇట్లు,

ప. కామేశ్వరరావు,

గుంటూరు తాలూకా, గుండిమెడ నివాసి.

★ స్వాతంత్ర్య కానుకలు ★

ప్రజా సేవకులకు కొత్త సంకెళ్లు!

15-8-48 న రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులైన జి. బాలాజీదాస్ గారు అరెస్టుచేయబడ్డారు. వీరితోబాటు పోతునూరి వీరన్న, యం. భాస్కరరావు, జి. వెంకటరావు, టి. సీతారామయ్య, జి శ్రీహరినారాయణ గార్లు కూడ అరెస్టు చేయబడ్డారు. వీరికి రక్షణ యిచ్చారనే నెపంపై కుటుంబరావుగారు అరెస్టుచేయబడ్డారు, వీరందరు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 55 వ సెక్షన్ ప్రకారం అరెస్టు చేయబడ్డారని తెలుస్తోంది. ఇంకా 24 గురు కమ్యూనిస్టులు కూడ 151 సెక్షన్ క్రింద అరెస్టుచేయబడ్డారని తెలుస్తోంది.

"క్రిమినల్ లా ఎమెండ్ మెంట్ చట్టంపై ఆధారపడే ప్రభుత్వం ... ఎప్పటికీ ప్రజాప్రభుత్వం కాదు."

— నెహ్రూ

మహారాజులకు కొత్త పదవులు

★

15-8-48 న భారతప్రభుత్వం ఈ క్రింది మహారాజులకు స్వాతంత్ర్య కానుకగా సైన్యంలో గౌరవపదవులను ప్రసాదించింది. మైసూరు మహారాజుకు 'మేజరు జనరల్' కోటా మహారాజుకు 'బ్రిగేడియర్', ధర్బాంగా మహారాజుకు 'మేజర్' బిరుదాలు బహూకరించింది.

★

"సంస్థానాధిపతులు సామ్రాజ్యవాదానికి మూల స్తంభాలు"

— నెహ్రూ

(8వ పేజీ తరువాయి)

అమెరికన్ సామ్రాజ్యవాదులకు కావలసింది.

అమెరికన్ ప్రభుత్వస్థానమైన 'వాల్ స్ట్రీట్' నుంచి వచ్చిన కోర్కెల ననుసరించి అప్పుడే ఇండియా కాంగ్రెసు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పరిశ్రమలు జాతీయంజేయటం విషయం బహిరంగంగానే వ్యతిరేకించబడింది. 'బొంబాయి ప్లాన్' అనే పేరుతో ఇండియన్ పారిశ్రామికాభివృద్ధికి తయారు చేయబడ్డ ప్రణాళిక గాలికి వదలబడింది. ముడిసరకుల నుత్పత్తిచేసుకుంటూ, ఇండియా వలసదేశ స్థానం అలాగే ఉంచబడుతోంది. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా చేసి అమెరికన్ పెట్టుబడికి ఆకర్షణగా ఇండియాను తయారుచేస్తున్నారు.

వలసదేశంగా ఇండియాను ఉంచటమే కాకుండా, పాకిస్థాన్‌నికూడా కలుపుకొని, ఇంకో ముఖ్యవిషయంలో ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇండియా పాకిస్థానాల్ని ఉపయోగించుకో చూస్తున్నారు. ఆగ్నేయ ఆసియా దేశాలలోని ప్రజోద్యమాలను, వాటి అభివృద్ధినిమాసి అదిరి ఈ ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులు, వారి కాలి బొటనవేలు క్రింద, వారి ఆర్థికబంధానికి లోబడిఉండే ఒక ఆగ్నేయ ఆసియా సమాఖ్యను ఏర్పరచాలని చూస్తున్నారు. బ్రిటిష్ సమాచారశాఖ, "ఇండియా, పాకిస్థాన్, సిలోన్ (బ్రిటిష్ డొమీనియన్) మలయా బర్మా (బ్రిటిష్ ఆక్రమిత సైన్యాలు) ఇండోనేషియా, ఇండో చైనాలు ఈ ఆగ్నేయ ఆసియా సమాఖ్యలో ఉండగలవని చెప్పింది.

ఇండియా ప్రధానమంత్రి, నెహ్రూ త్వరలోనే లండన్ వచ్చినప్పుడు, కమ్యూనిస్టు ప్రమాదాన్నుంచి రక్షించేందుకు ఆగ్నేయ ఆసియా సమాఖ్యకు, నాయకత్వం వహించి నడపమని అడుగుతారని అందరూ విశ్వసిస్తున్నారు. "సుస్థిరశాంతి" ఏర్పడగానే అమెరికన్ ధనప్రవాహం అందుబాటులో ఉంటుందని ప్రధానమంత్రి నెహ్రూకు వాగ్దానం ఇవ్వబడుతుందట.

బ్లిట్జ్, జులై 31

కాంగ్రెసులో రజాకార్లున్నారు

తెలతెలవారు చుండగానే తేల్ప్రోలు గ్రామం (గన్నవరం తాలూకా) యం. యస్. పి. ముట్టడించినారు. ఆ ఘోరం చూచినవాళ్ళు చెప్పితే వినవలసిందే గాని వ్రాస్తే లాభంలేదు. గన్నవరం తాలూకాలో దాళ్ళు జలియన్‌వాలాను మించిపోతున్నవి. కొన్నిగ్రామాల్లోను వెళ్ళి స్వయంగా చూచి వచ్చితిని. ఊరికి నాలుగువైపులనుండి అందిన వారిని గొడ్లను తోలుకొనివచ్చి సత్రపువద్ద బార్లుగా కూర్చోబెట్టి లాఠీలతోను, చింత బరికెలతోను షుమారు 50 మందిని రక్తం వచ్చేటట్లుగా కొట్టి వికృతాకార్లుగా చేసి గ్రామంలో ఊరేగించిరి. దాహం దాహం అన్నవారికి మంచినీళ్ళు యివ్వలేదు. నోట వచించరాని బూతుపదాలు చెప్పి వారిచే పాడించిరి. ఇందు కొందరు స్త్రీ సోదరీమణులు కూడా కలరు. ఇళ్ళలో జొరబడి చేసిన ధ్వంసం చెప్ప వీలులేదు........ గన్నవరం తాలూకాలో కాటూరు, కల్వపాముల, వెల్దిపాడు, యాకమూరు, చిన ఓగిరాల, పెనుమత్స. మామిడిపల్లి, కృష్ణాపురం, కుందేరుగూడెం మొదలగు గ్రామాల్లో వందలాది అమాయక రైతు, కూలి బాబులు నిలువనీడలేక, తింటానికి తిండిలేక ఎక్కడో ఒకచోట తలదాచుకుంటూ అజ్ఞాతవాసం చేయాల్సివస్తున్నది. ప్రజల్లో ఇదా కాంగ్రెసు రాజ్యం? రామరాజ్యం అంటే ఇదేనా? గాంధీగారు బ్రతికుంటే ఇలా జరుగునాఅనే ప్రశ్నలు వినవలసివస్తున్నది. బాధ్యతగలకాంగ్రెసువారు తమ వ్యతిరేకులనుకునే వారికి కమ్యూనిస్టు కలర్ యిచ్చి నాటకమాడుతున్నారు. మేము పదహారణాల పచ్చి కాంగ్రెసువాదులం అనే డబ్బా మ్రోగించుకొనే కొంతమంది బురఖా రాయుళ్లు వుయ్యూరులో ఏం చేస్తున్నారో తెలుసునా? ఒక్కొక్క కమ్యూనిస్టు రాజీనామాకు రు 25 ల చొప్పున తీసుకుంటున్నారు. అదిగాక పోలీసుస్టేషనులో నీపేరు కమ్యూనిస్టు లిస్టులో ఉన్నదని చెప్పిగూడా డబ్బు సంపాదించుతున్నారు. ఈ పోంబోకు రకాలకు యిప్పుడు పనేమిలేక ఈ బి-జి నెస్ మొదలు పెట్టినారు పాపం ఈ బురఖారాయళ్లు 1942 లో ఎక్కడున్నారో! అదేమిటంటే! క్రమశిక్షణ చర్యయా? నైజాం నియంతృత్వాన్ని ఛలాయిస్తూవున్న సేటి కాశీం రజ్వీని కృష్ణాజిల్లాలో వీటో పవర్ వెలగపెడుతున్న కాకాని వెంకటరత్నం గారికి భేదమేమైనా ఉన్నదాయని నేను సవాల్ చేస్తున్నాను. కాంగ్రెసులో యిటువంటి తుచ్ఛులు, లంచగొండులు బ్లాక్‌మార్కెటీయర్లు బి. బి. సి. గాళ్ళు పదవీ వ్యామోహపరులు ఉండబట్టే కాంగ్రెసు పేరు ప్రతిష్టలు గంగలో కలిసాయి......

—(జైహింద్‌నుండి 24–7–48)

(12 వ పేజీ తరువాయి)

సామ్రాజ్యవాదులు నూతనరూపంలో తగిలించుతున్న ఆర్థికసంకెళ్ళలోమనదేశాన్ని వుంచడం. ఇదంతా మన దేశాన్ని దోచుకోడానికి సామ్రాజ్యవాదులకు మార్గం సుగమంచేసి ఆర్థిక బానిసత్వాన్ని నెత్తిన రుద్దడమే.

ధైర్యం చేయాలి

అప్పు పెట్టిన భారతదేశం ఋణగ్రస్తుని దయాధర్మాలమీద ఆధారపడేస్థితికి గదిజారడంకంటె శోచనీయం మరొకటి వుండదు. మనం స్టర్లింగు 'ఏరియానుండి' కామన్ వెల్తునుండి విడిపోవాలి. మనదేశంలోని టీ తోటల్లోను, బొగ్గుగనులలోను, యితరత్రాను బ్రిటిష్ పెట్టుబడులు రు 700 కోట్లవరకు వుంది. ప్రతి సంవత్సరం ఆ పెట్టుబడులమీద బ్రిటను కోట్లకొలది లాభాలు గడించుతోంది. మన బాకీ క్రింద ధైర్యంచేసి భారత ప్రభుత్వం వాటిని జప్తుకట్టుకోవాలి. అప్పుడు వాటిమీద వచ్చే లాభాలతో మన పరిశ్రమల నభివృద్ధి చేసుకోవచ్చు. బ్రిటను తప్పక లొంగిరావలసివస్తుంది. మన దేశంనుండి ఎగుమతి అయ్యే జనపనార, అభ్రకం, టీ మొదలైన సరుకులు బ్రిటనుకు అవసరం. ఈ సరకులను బ్రిటను దిగుమతి చేసుకున్నందుకుగాను బ్రిటను మనకు భారీ యంత్రాలను సప్లయి చేయమని వత్తిడి చేయవచ్చు బ్రిటను అలా చేయనిరాకరించితే, మనకు భారీయంత్రాలను సప్లయి చేయడానికి అంగీకరించే జకోస్లోవేకియా, రష్యాలవంటి ప్రజాస్వామ్య దేశాలకే మన సరుకులు ఎగుమతి చేయవచ్చు. అప్పుడు మనదేశం ఆంగ్లో-అమెరికను సామ్రాజ్యవాదుల దయ మీద ఆధారపడవలసిన అగత్యం పట్టదు. మనం దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకుని మనం సర్వతోముఖంగా అభివృద్ధి చెందవచ్చు కనుక భారతప్రభుత్వం లొంగుబాటుతత్వాన్ని వదలుకునేటట్లు మన ప్రజలు వత్తిడితేవాలి.

చరిత్ర యెరిగిన సత్యం

ఎమ్. వెంకటరత్నం

శతాబ్దాల పర్యంతం
రాజిన రక్త బిందువులు
ఉడుకెత్తిన పోరుగాలులు
అనేక జ్వాలా శిఖలై
ఆకాశానికి లేస్తున్నాయ్!

మధ్యయుగ జమీందారుల
పద్ధతుల ననుసరించే
బుద్ధుల నల్లే ఉంచాలని
పెద్దలందరు యత్నిస్తుంటే
నికృష్ట జీవితాలన్నీ
ఒకటొకటే లేస్తున్నాయ్!

భూస్వాముల దోపిడికి
రక్తాన్నంతా అర్పించి
చాలీ చాలని జీతంతో
వెట్టిచాకిరి చేస్తుండే
పాలేరడుగో మేల్కొన్నాడు!
సమ్మెహక్కును ధ్వనించాడు!

వృత్తుల పెద్దరికం మనదేనని
శ్రద్ధాభక్తులు కలిగుండాలని
మనలో మనకే భేదం పెట్టి
కర్రలు ఊపే పెత్తందార్లను
పదఘట్టనలో అణచేసేస్తూ
ముందుకు సాగుతూన్న కూలీలు

చాకలిమంగలి వృత్తులవాళ్ళంతా
కష్టానికి ఫలితం కావాలని
ఒకే ఒక పదఘట్టనతో
పదంపాడుతు కదులుతున్నారు!

ఎండవానల కోరుస్తూ
ఆరుగాలం చెమటోడుస్తూ
భూములనన్నిటి పగలదున్నీ
సాగుచేసే కౌలుదారులు
దున్నేవానిదే భూమిహక్కని
లోకన్యాయం చాటుతున్నారు!
ఆచరణకు సిద్ధపడుతున్నారు!

తిండీ గుడ్డలు చాలక
చదువూ సంధ్యలు లేక
అప్పులతో అల్లాడుతు
మోయలేని బరువులతో
క్రుంగుతూన్న బీదరైతులు
దున్నేవానిదే భూమిహక్కని
దోపిడీల నరికట్టాలని
భవిష్యత్తు మాదేనంటూ
చరిత్రయెరిగిన నిత్యసత్యాన్ని
లోకానికి చాటుతున్నారు!
బాటల నిర్మిస్తున్నారు!!

డిటెన్యూల విజయం

నిరశన వ్రత సమాప్తి

★

కేరళ ప్రజానాయకుడు శ్రీ. ఎ. కె. గోపాలన్ గారిని ప్రత్యేక గదిలో నిర్బంధించుట చే దానికి వ్యతిరేకంగా ఆయన జులై 24 నుంచి నిరసనవ్రతం ప్రారంభించారని గతసంచికలోనే ప్రచురించాం. ఆయనకు సానుభూతిగా డిటెన్యూలకు వైద్యసౌకర్యాలు మొదలగునవి కావాలని ఇతర డిటెన్యూలందరూ నిరసన వ్రతం ప్రారంభించారు. చివరకు ప్రభుత్వం దిగిరాక తప్పలేదు. వారి కోరికలను ప్రభుత్వం మన్నించుట చే అందరూ నిరసనవ్రతం ముగించారు.

జైలులో వైద్య సౌకర్యములు సరిగా లేవనటానికి ఉదాహరణా అన్నట్లు చిట్టివలస కార్మికనాయకులను జె. వి. కె వల్లభరావుగారు ఎమ్ ఎ. జైలులో వైద్యసౌకర్యములు చాలక విపరీతముగా ఆరోగ్యము చెడుటవలన రాజమండ్రి టౌన్ హాస్పటలులో చేర్చినట్లు తెలుస్తోంది. అలాగే శ్రీ వావిలాల ఫరిసితి మద్రాసు హాస్పటలులో చేర్చినా ఇంకా బాగా లేదని వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా తగు శ్రద్ధ తీసుకుంటుందా?

[22 వ పేజీ తరువాయి]

వచ్చేకూలివల్ల సుఖజీవనం గడపటం సాధ్యపడుతోంది.

11 సేర్ల ధాన్యం నుంచి కూలి 25, 30 సేర్ల దాకా పెరిగింది రోజుకు కూలి పూర్వం ఇచ్చే 8 - 12 అణాల నుంచి 1-8-0 దాక పెరిగింది. రోజుకు పని గంటలు నిర్ణయించ బడ్డాయి. పూర్వం రోజుకు స్త్రీ కూలి రెండణాలు మాత్రమే. ఇప్పుడు 8 - 10 దాక ఉంది. తెలంగాణా విముక్త ప్రాంత గ్రామ జీవితంలో అరుణోదయమైంది.

ఈ క్రింది ఉదాహరణవల్ల ఈ నూతన విధానం ఎటువంటి సమాజ వ్యవస్థను నెల కొల్పిందో తెలుస్తుంది.

ఈ మధ్యనే ఒక గ్రామంలో దేశముఖును పంచాయితీ విచారించింది అతను అందరి దోపిడీగాళ్ళలా పారిపోక గ్రామంలోనే ఉన్నాడు పంచాయితీ విచారణలో ఆ దేశ ముఖు ఏమేమి అన్యాయాలు చేశాడో ఒక్కొక్కరూ చెప్పారు. చివరకు అతని అక్రమాలకు శిక్షవిధించటంతో దేశముఖు ప్రజాశక్తికి తలవంచి తీర్పు నంగీకరించాడు అందరూ దేశముఖు ఇంటికి వెళ్ళారు అక్కడ పూర్వంనుంచి దేశముఖు దగ్గర పనిచేస్తున్న నౌకరున్నాడు ఆను పంచాయితీ సమయా నికి అక్కడికి రాలేకపోయాడు పంచాయితీ దార్లను చూడగానే దేశముఖు చేతులో తనకి జరిగిన అన్యాయాలను చెప్పటం ప్రారంభిం చాడు. ఇంతలోనే దేశముఖు అందుకుని "అంతా అయిపోయాక మళ్ళా నన్ను రచ్చ కీడుస్తున్నావు. ఖబడ్దార్ జాగ్రత్త..." అని నోరుజారాడు వెంటనే నౌకరు మహో కరు కుగా "ఆగండి. నోరుముయ్యటం మంచిది. పంచాయితీ మాది మా చార్జీలు మా ఇష్ట మొచ్చినప్పుడు చెప్పతాం" అని అన్న తరు వాత దేశముఖు తనది తప్పేనని చెంపలేసు కున్నాడు అయినా చింత చచ్చినా పులుసు చావలా అతనిలో ఏదో దొలిచి ఇంతలోనే పంచాయితీదార్లతో తనకి త్రాగుడలవాటు ఉన్నందువల్ల ఒక సీసా బ్రాందీకి పర్మిషన్ ఇప్పించవలసిందిగా కోరాడు. అక్కడే ఉన్న ఒక రైతు ఈ దేశముఖు తప్పత్రాగే ఈ అత్యాచారాలన్నీ చేశాడనీ, కనక అతనికి నిషా వస్తువులు ఇవ్వకూడదని పంచాయితీకి చెప్పాడు. అదివిని దేశముఖు పూర్వం తన దోపిడీ రాజ్యంలో లాగ ఆ రైతుమీద "నువ్వెందు కలగజేసుకుంటావని విరుచుకుపడ్డాడు కాని ఆ రైతు ఎదురుదెబ్బ తీశాడు "పంచాయితీ" మాది ఇందులో కలగజేసుకోటం ఏముంది. మా అభిప్రాయాన్ని మా ఇష్టమొచ్చినప్పుడు చెప్పతాం" దేశముఖుకు దిమ్మ తిరిగింది.

ఈ వూరికి పూర్వంనుంచి వస్తున్న ధనిక, దేశముఖుల సమాజిక వ్యవస్థబదులు, ప్రజల పురోభివృద్ధికి ప్రజాతంత్ర సమాజిక వ్యవస్థ నెలకొల్పబడుతోంది

సాంఘిక పరివర్తన

హరిజనోద్ధరణ ఆందోళన పట్టాలు లేకుండానే అంటరానితనాన్ని తవ్వి పాతేశారు చివరకు కులసేభేదమే నశిస్తోంది జనగామ, సూర్యరావుపేటలనుంచి కులాంతర వివాహాలు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి

మణుగులకొద్దీ బరువున్న వాడి వస్త్రాలంకారలను వదిలితే, తప్పేశేవాయ లంబాడీ వనితలకు ఆ గుస్తులు ఉతుకుకోటానికి కూడా వీలులేకుండా ఉంటాయి. కుట్టుకోటానికి కొన్ని నెలలు పడతాయి కాని ఈ రోజున ఆ లంబాడీ వనితలే చక్కగా చీరలు కట్టుకొని బజారుకి వస్తున్నారు. ఈ పరిణామం వారిలో రావటం విప్లవాన్ని మించినది.

సంఘాన్ని నిర్వీర్యం చేస్తున్న ఇంకొక దురాచారం బాల్యవివాహాలు వీటిని చట్టాలలో నిషేధించక పోయినా ఆచరణలో నిషేధించబడ్డాయి ప్రజాచైతన్యం పెంపొంది ఇటువంటి దురాచారాలు రూపుమాసి పోతున్నాయి ముసలులకు బలవంతంగా ఇచ్చి పెళ్ళిచేయబడ్డ యువతులు విడాకులు పొంద గలుగుతున్నారు బలవంతాన జరిగే పెళ్ళిళ్లు ఈనాడు లేవు

పెళ్ళిళ్ళు పూర్వంలా దీపధూపాలతో కాక సామాన్యమైనవిగా నిరాడంబరంగా జరుగుతున్నాయి ఇప్పుడు బ్రాహ్మణులు, చివరికి మతగురువులుకూడా ప్రస్తుతం జరుగుచున్న పెళ్ళిళ్ళు శాస్త్రీయమని శ్లోకాలు చదువుతున్నారు.

పిల్లలు స్వతంత్రవాయువు పీలుస్తున్నారు. ఈరోజుల్లో వారి ప్రియమైన ఆట 'రజాకార్లతో పోరు'. ఒకసారి ఇలాగే పిల్లలందరూ కూడి కొందరు రజాకార్లగాను కొందరు ప్రజా సైన్యంగాను జట్టులుకట్టి ఆట మొదలెట్టారు. కాని పిల్లలకు రజాకార్లంటే ఉండే అసహ్యం వల్ల నిజంగానే రజాకార్లని బాదుతున్నా మనుకొని రజాకార్లుగా నటిస్తున్న జట్టులోని పిల్లలని కొట్టటం మొదలెడితే పెద్దలు కలగ జేసుకుని విడిపించాల్సివచ్చింది వారే తెలంగాణ బాలురు.

పిల్లలు చదువుకుంటారు. వారికోసం పాఠశాలలు మామూలుగా పని చేస్తున్నాయి, ఆటలు పాటలు మాత్రమే కాక, పెద్దలుకూడ చేయలేనటువంటి, వాడలుతీసేవారుపనిపిల్లలు జయప్రదంగా నిర్వర్తిస్తారు.

ఈ గ్రామాల్లోని పిల్లలు తల్లుల్ని లక్కపిడతలు కావాలని కోరరు వారు కోరేవి...

విల్లు బాణం ... కాట్ బాల్ ... ఉండేలుబద్ద ... పంగల కర్ర... ఇంకా ... తుపాకులు.

ఇదంతా చూసి మీరు భ్రమపడబోకండి. ఆ గ్రామాల ప్రజలు ఈ వినూత్న శకారంభంతోపాటు, ఇంకా జీవన్మరణ పోరాటం సలుపుతూనే ఉన్నారు. వారిది జీవన్మరణ పోరాటం - అందులో వారి తల్లి గడ్డ రక్షణార్థం, తమ స్త్రీ గౌరవ రక్షణార్థం చిన్నపిల్లలు సైతం ఆయుధాలు పట్టాల్సివచ్చే యుద్ధం - అటువంటి భీకరపోరాటాన్ని సాగిస్తున్నారు తెలంగాణా ప్రజలు. అయినా వారి జీవితంలో నూతనశకారంభం చేశారు.

తెలంగాణా జిందాబాద్.

విశాలాంధ్ర జిందాబాద్.

చందాదారులకు

★

సంవత్సరానికి	...	5-8-0
6 నెలలకు	...	3-0-0
3 నెలలకు	...	1-8-0

తెలంగాణలో
దున్నువానికే భూమి

(1వ పేజీ తరువాయి)

ముస్లిం భేదాలులేవని తెలుసుకొని, ముస్లింలందరూ తిరిగి వస్తున్నారు. అందులో ఒకతన్ని "నీకు ఇప్పుడు భయంలేదా" అని అడిగాను. "భయం ఏముంది. ఇప్పుడు నా సోదరుల - కష్టజీవుల - రాజ్యం ఇది. కనకే మేంతిరిగొచ్చాం" అన్నాడు.



విద్యార్థి వీరయోధుడు,
పి. వెంకట రెడ్డి
(వీరి జీవితము గతసంచికలో
ప్రచురించబడింది)

ఇంకా ఇలా అన్నాడు "ముందర మేం కమ్యూనిస్టుపార్టీకూడ ముస్లిం వ్యతిరేకపార్టీ అనుకున్నాం. మమ్మల్ని అణచివేడుతుందనుకున్నాం. కాని ఇప్పుడు మేం తెలుసుకున్నాం మా కళ్ళారా చూస్తున్నాం..."

"నీవు రజాకార్లలో ఎందుకు చేరలేదు" అని అడిగాను.

"మేం రైతులం. బీద ప్రజలం. భూస్వాములకు, దేశముఖులకు సాయం చేయడం మా కిష్టంలేదు. మాతోడి రైతుసోదరుల ప్రక్కన నిలబడతాం. గూండాలు, పోకిరీలు మాత్రం రజాకార్లలోజేరి పని చేస్తారు..."

ఈ ముస్లింలకుకూడ వారు పోగొట్టుకున్న పొలం ఇతరులలాగే వారికీ వచ్చింది. ఇతరుల లాగే వారూ హెచ్చుకూలి ననుభవిస్తున్నారు

అందరినీ ఇంతగా ఆకర్షిస్తోంది అక్కడ నూతన విధానం - పంచాయితీ పరిపాలన - దున్నేవానికే భూమి. అయితే వాటి పునర్నిర్మాణ కార్యక్రమానికి నిత్యం రజాకార్లు నైజాం పోలీసులు చేసే దాడులు అడ్డుతగులుతూనే ఉన్నాయి. వాటిని వారు ధైర్యంగా ఎదుర్కొని ముందుకుపోతున్నారు.

నిత్యం ఈ దాడులనుంచి రక్షించుకునేందుకు, ప్రజలు పంచాయితీల సహాయంతో చిన్న చిన్న గుడిశలను నిర్మించుకుంటున్నారు. దాడి తర్వాత తిరిగి వాటిని నిర్మించుకోవటం అతి సులభం.

కర్ర, ఆకు మొదలయిన పంచాయితీ ఊరికనే గ్రామ ఉమ్మడినుంచి వస్తాయి. పూర్వం వీటికి ప్రజలు దేశముఖుకు డబ్బు ఇవ్వాల్సి ఉండేది. దాంతో సరియైన గుడిశకూడా వేసుకోలేకపోయేవారు ఎక్కువమంది ప్రజలు.

చెరువులు, కాలువలు, గళ్ళు, అన్నీ పంచాయితీయే బాగు చేయిస్తుంది. కొత్తవికూడా నిర్మించబడుతున్నాయి. పూర్వం వీటి మరమ్మతులకు దేశముఖుల దయాధర్మ భిక్షం మీద ఆధారపడాల్సి ఉండాల్సొచ్చేది.

అదీకాక పూర్వం, నూటికి 50 వంతులు పైగా నీటిని దేశముఖు స్వంతానికి వాడుకునేవాడు. రైతుల పొలాలు ఎండగట్టేవాడు. ఇప్పుడు వంతులవారీగా న్యాయంగా నీటిని రైతులందరూ ఉపయోగించుకుంటున్నారు. ప్రతిదాంట్లోను ప్రజావసరాలు ముందర చూస్తారు.

బంజరుభూములు అనేకం సాగులోకి తేబడుతున్నాయి. ప్రత్యేకం పోరాటం నిత్యం ఉధృతంగా జరుగుచున్నచోట్లమాత్రం వ్యవసాయం కుంటుపడుతోంది.

పంచాయితీలవల్ల వ్యాపారపంటలు తగ్గించబడుతున్నాయి. ప్రజల కవసరమైన చెరుకు, పత్తి, ధాన్యం మొదలయినవి పండిస్తున్నారు. వ్యవసాయపు పనిముట్లుకూడా తయారు చేస్తున్నారు. రైలుపట్టాలనుంచి మిలటరీట్రక్కుల నుంచి సంపాదించిన ఇనుము ఉక్కుతో ఈ పనిముట్లు ప్రస్తుతం తయారుచేస్తున్నారు.

నూలు, బట్ట కొరత ఎక్కువగా నేఉంది. పట్టణాలకిగాని, యూనియన్ ప్రాంతాలకిగాని ప్రజలు పోలీసు భయంవల్ల వెళ్ళలేకపోతున్నారు. అయినా పూర్వం ధనికుల కోసం కంబళ్ళు మొదలగునవి తయారయే ఉన్నితో ఈరోజున వారికి కావలసిన వస్త్రాలను తయారు చేసుకుంటున్నారు.

కాగితపు పరిశ్రమ, తోళ్ళపరిశ్రమ, గృహ పరిశ్రమలక్రింద అభివృద్ధి చెందుతున్నాయి. ఉప్పు మొదలగు పదార్థాలు ఎక్కువగా లేకపోవటంవలన ధరలు కొంచెం హెచ్చుగానే ఉన్నాయి. అయినా అధికలాభాలు అరికట్టి గ్రామ సహకార సంస్థలద్వారా అవి అమ్మబడుతున్నాయి. గ్రామాలలో తయారయే సరకులధరలు పూర్వంకన్న చాలా తక్కువగానే ఉన్నాయి ఉదాహరణకు: వడ్ల ధర ఖుర ఒకటి రు 8-10-0 నుంచి రు 3-8-0 కు తగ్గింది. ఇలా తయారుచేయటానికి పండించటానికి వీలుకాని వస్తువుల ధరలుమాత్రం కొంచెం పెరిగినాయి.

బీద ప్రజల ఆదాయం పెరిగింది. చివరకు వ్యవసాయ కూలీకి కూడ.

(మిగతా 21 వ పేజీలో)

Edited, Printed & Pubished by N. V. Narayana from Navayuga office,
Main Road, Kottapet. Guntur, and Printed at Abhyudaya Press, Bezwada.